UNIVERSAL
LIBRARY
OU_204077
UNIVERSAL
LIBRARY

OUP -739 -25-4-81 -10,000.

# OSMANIA UNIVERSITY LIBRARY

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below

# చ్యుత పట్వర్ధన్

౧౧



ఆగస్టు; ఉద్యమ వీరుడు

# అచ్యుత పట్వర్ధన్.

★

పబ్లిషర్సు:

శ్రీ సత్యనారాయణ పబ్లిషింగ్ హౌస్

ఇ. బి. 34 రాజమండ్రి. మే, 1946.

గోపరాజు వెంకటానందం

కాపీరైట్]

[వెల 0-8-0

# అంకితము

ఆగస్టు

స్వాతంత్ర్యోద్యమంలో

ఆహుతియైన

అజ్ఞాత యోధులకు

శ్రీనివాసా ప్రెస్,
రాజమండ్రి.

# ముందుమాట

అనుకున్న మాట నిజం. ఆగస్టు ఉద్యమమే అంతిమ స్వాతంత్ర్య పోరాటం కాగలదని, కాని 1942 ఆగస్టు 8 వ తేదీని కాంగ్రెసు నాయకులు ఉపన్యాసాలలో, ఉద్ఘాటించిన విప్లవభావాలు, ఆచరణలో వెళ్ళచేసిన హెచ్చుస్థాయిలో వెళ్ళలేదు. అందుచేతనే ఆగస్టు విప్లవం విఫలమొందది.

విప్లవం విఫలమైనా ఆ ఉద్యమచరిత్ర భావిభారత వంశతతికి ఒక అభినవ భారతయుద్ధంగా కన్పడగలదనడంలో అతిశయోక్తి ఏమీలేదు. ఆ స్వాతంత్ర్యోద్యమసారథి అజ్ఞాతవాస జీవితం గడుపుతూ విజయమందిన అచ్యుత్ పట్వర్ధన్. అట్టి స్వాతంత్ర్యవీరుడు అచ్యుత్ పట్వర్ధన్ జీవించుగాక.

గ్రంథరచనకు తోడ్పడిన పత్రికలు—

ఆంధ్రపత్రిక

జన్మభూమి

ఇండియన్ ఎక్స్‌ప్రెస్

ఫోరమ్.

# గ్రంథకర్త

గ్రంథకర్త శ్రీగోపరాజు వెంకటానందంగారి జననం ది 19—3—1919 స్వగ్రామం నిడదవోలు, ఉత్సాహముగల యువకులు. 1936లో చదువు ముగించగానే గ్రంథాలయోద్యమంలో రెండుసంవత్సరాలు పనిచేసిరి. నిడదవోలులో పట్టణ యువజనసంఘమును స్థాపించి, దానికి చాలకాలము కార్యదర్శిగా పనిచేసిరి. కామ్రేడ్ జయప్రకాశ నారాయణ గారు 1940లో నిడదవోలు వచ్చినపుడు వారికి నిడదవోలు పట్టణయువజన సంఘం తరపున సన్మానపత్రము నిచ్చిరి. 1948 లో హరిజనోద్యమములో ప్రవేశించి, ప. గో. జిల్లా హరిజన సేవకసంఘ మేనేజరుగానుమారు ఆరుసంవత్సరములు పనిచేసిరి.

వీరు పత్రికలద్వారా ఆంధ్రులోకానికి చిరపరిచయులే. ఆంధ్ర దేశంలోని సుప్రసిద్ధ పత్రికారచయితలలో వీరొకరు. ప్రస్తుతం ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికాలేఖకులు. వీరు యిదివరలో చాలగ్రంథములు రచించి ఆంధ్రప్రజకు చవిచూపించారు. వీరువ్రాసిన 'ప్రపంచవింతలు' కాశీహిందూ విశ్వవిద్యాలయంలో మెట్రిక్యులేషను పరీక్షకు పాఠ్యగ్రంథం గాకూడా పెట్టారు. వీరురచించిన గాంధీమహాత్ముని జీవితం డాక్టరు పట్టాభివంటి ప్రముఖులను మన్ననలనుకూడాపొందింది.

సామ్యవాద భావాలుగల చక్కని రచయిత.

# ఆగస్టు ఉద్యమ వీరుడు
# అచ్యుత పట్వర్ధన్

ఏ కోట బ్రిటిషు ప్రభుత్వానికి పెట్టని కోటయై భారత జాతీయ నాయకులు బందిఖానాపాలయినారో, ఏ కోటలలో భారతీయుల పంచ ప్రాణములను బంధించి బ్రిటిషు ప్రభుత్వము భారత దేశాన్ని నానా భీభత్సము చేసివైచెనో, ఏ కోట భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజాదుకు స్వాతంత్ర్య శాసనా నిలయమయ్యెనో, ఏ కోట ఆనంద భవనంలోని తూగుటుయ్యాలలో నివసించు జవహర్లాల్ పండితుని ఆటస్థలమయ్యెనో, ఆట్టి చారిత్రాత్మకమైన అహమ్మదునగర కోటకు రెండు మైళ్ళ దూరములో మాత్రమే ఆగస్టు స్వాతంత్ర్య వీరుడు అచ్యుత పట్వర్ధన్ నివాసం.

స్వాతంత్ర్య నిరోధకులు, బ్రిటిషు ప్రభుత్వ గులాములు ఎవరేమన్నా, నిస్సందేహంగా — 1857 లో జరిగిన సిపాయి విప్లవం, 1942 లో జరిగిన స్వాతంత్ర్య విప్లవం — ఈ రెండున్నూ భారత దేశ చరిత్రలో చరిత్రకారులచే సువ

ర్ణాక్షరాలతో లిఖించబడతాయి. భారతదేశ చరిత్రలోనే గాక—భారతదేశమును ప్రత్యక్షం పరిపాలిస్తున్న బ్రిటిషు ప్రభుత్వ చరిత్రలో విప్లవాత్మకంగా ఏ చరిత్రకారులైనా వ్రాయవలసివచ్చే పుటలు ఇవి, ఆగస్టు విప్లవాలను రెంటిని గుర్తించకుండా బ్రిటిషు చరిత్ర వ్రాయలేరు.

1942 ఆగస్టు స్వాతంత్ర్యోద్యమం—ఒక గొప్ప ప్రజా విప్లవం, కాంగ్రెసు మహాసభ అధ్యక్షుని ఆ స్వాతంత్ర్యోద్యమం ప్రారంభించి యుండక పోవచ్చు. గాంధీ మహాత్ముడు ఆ స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించి యుండకపోవచ్చు. కాని ప్రపంచ మహాపురుషుడు గాంధీ మహాత్ముని నాయకత్వమున స్వాతంత్ర్య సమరానికి సన్నాహాలు చేయుచున్న దేశనాయకులంతా బొంబాయిలో సమావేశమవగా, బ్రిటిషు ప్రభుత్వము భయపడి, పశుబల ప్రదర్శనము గావించి భారత స్వాతంత్ర్య వీరులను బంధించి, ప్రజలను రెచ్చగొట్టిన ప్రజావిప్లవం ఆగస్టు ఉద్యమం.

ఆ మహోద్యమానికి ప్రజతే నాయకత్వం వహించి ప్రభుత్వమారణ యంత్రాలను ఢీకొన్నారు.

ఇట్టి చరిత్రాత్మకమైన విప్లవంలో ప్రధాన పాత్ర వహించి యువకులకు, స్వాతంత్ర్య వీరులకు ఆదర్శప్రాయుడు కాగల్గాడు అచ్యుత పట్వర్ధన్.

ప్రభుత్వ రహస్యములను ప్రభుత్వ గూఢచారులకంటె ఎక్కువగా తెలుసుకొని, బ్రిటిషు ప్రభుత్వ అంగరక్షకులై మన దేశంలో వారి స్థిర నివాసమునకు కారకులైన పోలీసు సిబ్బందిని నానా అవస్థలు పెట్టి, సుమారు నాలుగు సంవత్సరాలు అజ్ఞాతవాస జీవితంలోనుండి సతారా జిల్లాలో బ్రిటిషు ప్రభుత్వాన్ని రూపుమాపి, ప్రజా ప్రభుత్వ నిర్మాణమునకు కారకుడైన అచ్యుత పట్వర్థన్ జీవితం యువకులకు చాల యుత్సాహము కలుగ జేయును.

అచ్యుత పట్వర్థను 1905 ఫిబ్రవరి 5 వ తేదీని జన్మించెను తండ్రివైపు, తల్లివైపు కూడా గొప్ప సాంప్రదాయములగల కుటుంబము. తండ్రి పేరొన్నికగన్న ప్లీడరు. గొప్ప దాత. అచ్యుత్‌ను కన్న తల్లి ఒక వీరమాత. ఆమె కన్న సంతతిలో చాలమంది భారత స్వాతంత్ర్యోద్యమమున పాలు పంచుకొన్న వారే. తన అరువదవ ఏట ఆ వీరమాతయే స్వాతంత్ర్యోద్యమములో కారాగార ప్రవేశము చేసెను.

అచ్యుత్ అన్నగారైన రావుగారు స్వరాజ్యోద్యమములో అనేకమార్లు జైలుకు పోయెను, అచ్యుత్ సోదరి విజయ 1943 లో కాలేజీనుండి బయటకువచ్చివేసి, ఆగస్టు ఉద్యమంలో పాల్గొని తన సోదరుడైన అచ్యుత పట్వర్థనకు, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నిర్మాత జయప్రకాశ నారాయణకు అంతరంగిక కార్యదర్శిగా పనిచేసెను. ఆగస్టు మహోద్య

ద్యమములో ఈమెకు తెలిసిన రహస్యాలు ఈమెతో కలసి పనిచేసిన యితరులకుకూడా తెలియువని ప్రతీతి. అచ్యుత్, ఆతనిసోదరికూడా బ్రిటిషుప్రభుత్వమును భారతదేశమునుండి తొలగించుటకు గాంధీమహాత్ముని దివ్యసందేశము "కర్తవ్యమో మరణమో" (డు ఆర్ డై) ననుసరించి పోరాటము సల్పిన ధీరులలో ఒకరు.

అచ్యుత పట్వర్ధను విద్యాభ్యాసము చేయుకాలములో కూడా ఎప్పుడూ తీవ్రాలోచనా పరుడై యుండెడివాడు. ఈతని సోదరుడు "రావు" కు వలె ఈతనికి ఆటలయందు మనసెక్కుడిదిగాదు. రావు స్కూలు ఆటలలో మంచిదిట్ట. రావును వారికుటుంబములో రావుసాహెబు అని పిలిచెదరు. రావు అచ్యుత్‌లు చిన్నతనమునుండికూడా అన్నివిషయములలో ఏకాభిప్రాయులై కలిసి మెలసి యుండెడివారు. అచ్యుతపట్వర్ధన్ గొప్ప సంగీతపాటకుడు. అన్నిరకముల పాటలు, వాయిద్యములకూడా కరతలామలకము. చిన్నతనములోనే అచ్యుత్ శాస్త్రీయసంగీతమును ఆలాపించడం మొదలు పెట్టెను. స్కూలులో ఉపాధ్యాయులచే తెలివైనవాడుగనే మన్ననలను బొందెనుగాని, గణితమన్న ఈతనికి తలనొప్పిగా యుండెడిది.

అచ్యుతకుటుంబము స్వాంధనవంతుల కుటుంబము. వీరి గృహము నిత్యాన్నదానమునకు. అతిధులతోను కళ

కళలాడుతూ యుంటుంది. ఈతనితండ్రియొక్క పినతండ్రికి కూడా చాలధనముండెను. కాని ఆతనికి సంతానములేదన్న బాధమాత్రము పీడించుచుండెను. అచ్యుతపట్వర్ధన్ తెలివైనవాడే గాక చాల అందమైనవాడుకూడా; అందుచేత ఆయన అచ్యుత పట్వర్ధనను దత్తతచేసుకొనెను.

హిందూదేశంలో కాశీపుణ్యక్షేత్రముగానే గాక గొప్పవిద్యానిలయముగాకూడ పేరెన్నికగన్నది. భారత జాతీయత మూర్తగట్టుకొని మూర్తీభవించినట్టి ప్రఖ్యాతిగన్న విశ్వవిద్యాలయములలో కాశీవిశ్వవిద్యాలయము మొదటిది యని చెప్పాలి. ఆవిశ్వవిద్యాలయములో విద్యనభ్యసించిన విద్యార్థులలో చాలమంది ఏదోఒకవిధముగా భారతస్వాతంత్ర్యానికి అంజలిపట్టినవారే. రావు, అచ్యుత్ లిద్దరు అహమ్మదునగరులో మెట్రిక్యులేషను పరీక్షపూర్తి చేయగనే, ఉన్నతవిద్యాభ్యాసం కొరకు కాశీహిందూవిశ్వవిద్యాలయమున జేరిరి.

భారతదేశముయొక్క పేరుప్రఖ్యాతులువిని విదేశ విదుషీమణి డాక్టరు అనిబిసెంటమ్మ దొరసాని 1893 నవంబరు 16 వ తేదీని ఇండియాకు వచ్చెను. అనిబిసెంటు జీవితపర్యంతా వధి పతితజాతి నుద్ధరించి దేశమానవకళ్యాణమునకు తోడ్పడుటయే. అనిబిసెంటు భారతదేశంలో కాలిడగనే భారతమాత ఆమెను సహృదయపూర్వకంగా ఆహ్వానించింది. పవిత్ర

భారతభూమి ఆమెను ఆకర్షించగనే, ఆమె మానవయోగ్యము ననుకూలపరిదేశము చూచుకొని, భారతీయనిత్యజీవితవిధానంలో లీనమైపోయింది. బిసెంటమ్మ కండ్లయెదుట బానిస భారతదేశము పరపరిభుత్వమువచ్చి ఎట్లు పీల్చి పిప్పిచేయుచున్నదీ ప్రత్యక్షమైంది. అంతేకాదు—తొల్లి భారతదేశ ఔన్నత్యమున్నూ, భారతదేశం ప్రపంచానికి ఏవిధంగా తన ప్రభావమునుచాటి అనాగరికజాతులకు నేర్పమందికి అందులో ఎట్లా నాగరికతనేర్పిందీ ఆమెకు క్రమముగా తెలియవచ్చింది. అరచేతిలో సామ్రాజ్యాలు పెట్టుకొని పరిపాలించిన రాజఋషులు, కేవలం తమ తపోమహిమచే లోకకళ్యాణాన్ని సనుకూర్చి మానవాభ్యుదయానికి తోడ్పడిన మహాఋషులు కాయుదలగువారు మసిలిన పావనభూమి భారతభూమియని ఆమె గ్రహించింది. రణరంగమందు వెన్నిచ్చి పారిపోయిన శత్రువును వదలుట, శరణుయని చేయిచాచిన గర్భశత్రువుని అభయమిచ్చి రక్షించుట మొదలగు రాజకీయన్యాయశాస్త్రసూత్రములనుప్రపంచానికి నేర్పినది భారతదేశమే యనికూడ బిసెంటు తెలుసుకొనెను వెంటనే ఏనాటికైనా ప్రపంచానికి శాంతిబిక్ష పెట్టగలిగేది భారతభూమియే యని లోకానికి గొంతెత్తిచాటింది. అప్పటినుండి బిసెంటమ్మ భారతభూమిని తనభవిష్యత్కార్యక్రమానికి పీఠభూమిగా చేసుకొని, తనమాతృదేశం భారతదేశం అని చెప్పుకొనుటకు గర్వించింది.

డాక్టరు అనిబిసెంటు భారతదేశంలో దివ్యజ్ఞానసమాజము నొకదానిని స్థాపించి, ప్రపంచమంతటా ప్రచారము గావించెను. ఆరోజులలో ఈ దివ్యజ్ఞానసమాజముచే ఆకర్షింప బడినవారిలో అచ్యుతపట్వర్ధను కూడనొకడు. ఆసమాజము యొక్క ముఖ్యసూత్రము మానవసేవయే.

ఇట్టి ఉన్నతాదర్శముకొరకు 1898 లో డా॥ అనిబిసెంటు కొంతమంది తన అనుచరులైన భారతీయుల సహాయముచే "సెంట్రలు హిందూకాలేజి" అనుఒక విద్యాలయము 8 జూన్‌లో స్థాపించెను. దీనికి గొప్పవిద్యావేత్తయని పేరు గాంచిన డా॥ జి. యస్. అరండేలుగారు ప్రిన్సిపాలుగానుండిరి

'ఈవిద్యాలయంలో పనిచేయు ఉపాధ్యాయులందరు కేవలం ధనంకొఱకుగాక సేవాభావంతో విద్యార్థుల అభివృద్ధియే దృష్టియందుంచుకొని పనిచేసిరివారు. ఈవిద్యాలయములోని ఉపాధ్యాయులలో ఒకరినిమించిన ఒకరు ప్రజ్ఞాధురీణులు. భగవాన్‌దాసు, గోవిందదాసు, జ్ఞానేంద్రనాథ్ చక్రవర్తి, ఉపేంద్రనాథ బాసు, ఐ. యన్. గుప్త, పి. కె. తెలాంగ్ మొదలైన మేధావులంతా యుండెడివారు.

అచ్యుతపట్వర్ధన్ తండ్రి తనకు దివ్యజ్ఞాన సమాజముపైన, అందులోపనిచేసే ఈ మేధావులపైన యున్న గాఢవిశ్వాసంకొలది రావు, అచ్యుతపట్వర్ధన్‌లను ఉన్నతవిద్యకై కాశీ హిందూ విశ్వవిద్యాలయమునకు పంపెను. అనిబిసెంటు స్థాపిం

-చిన ఈకళాశాలను కొంతకాలము గడిచిన పిమ్మట కాంగ్రె సుగద్దె రెండుమార్లెక్కిన మదనమోహన మాలవ్యా పండి తుడు తీసుకొని హిందూ విశ్వవిద్యాలయముగా మార్చెను.

రావు; అచ్యుత సోదరులు కాశీ హిందూవిశ్వవిద్యాల యములో మహామేధావులని పేరుగాంచిన పి. కే. తెలాంగ్, జ్ఞానచంద్ గార్ల ప్రియశిష్యులై, వారిఅనుగుణాడల ననుసరింప గల్గిరి. సోదరుడు రావులో మంచి వాగ్ధాటియుండె. ఒకసారి అంతర్విశ్వవిద్యాలయ వక్తృత్వ పోటీలలో పాల్గొని ఒకపెద్ద బహుమానమునుకూడ పొందెను. ఒక పర్యాయముఅచ్యుత పట్వర్ధను విశ్వవిద్యాలయపార్లమెంటుకు ప్రధానమంత్రిగా ఎన్నుకోబడెను.

కాశీ హిందూవిశ్వవిద్యాలయంలో పట్వర్ధన్ ఎం. ఏ. డిగ్రీబొందిన తర్వాత యూరపువెళ్ళివచ్చెను. యూరపునుంచి రాగానే, తాను ఏవిశ్వవిద్యాలయములో విద్యనభ్యసించిగొప్ప పేరు ప్రఖ్యాతులు గాంచెనో, ఆవిశ్వవిద్యాలయములోనే పట్వర్ధను అర్థశాస్త్రపండితునిగా చేరెను.

అంతలో, దేశంలో శాసనోల్లంఘనోద్యమము ప్రారంభమయ్యెను. గాంధీమహాత్ముని స్వాతంత్ర్య శంఖారావము భారతదేశములోని ఆబాలగోపాలమును ఉద్రేకపరచి స్వాతంత్ర్యరంగమున కురికించెను. అప్పటికే బ్రిటిషు ప్రభుత్వ కారాగారాలు చాలభాగము స్వాతంత్ర్యవీరులతో నిండిపో

యెను. దేశమంతటా విప్లవము ప్రజ్వలనముగా
వించి, మాతృదేశ దాస్య విమోచనకు కంకణము కట్టుకొన్న
త్యాగధనులనలాటీ ప్రయోగము చేసి కారాగారములకు పంపు
చుండెను. ఈ స్వాతంత్ర్య సమరములో ఎక్కువ త్యాగములో
పాల్గొని, నాయకత్వం గా ధీరులైన తెలుగువారు స్వాతంత్ర్య సందే
శమును అక్షరాలా ఆచరించి అమలు జరిపిన యువకులే.
ఈ సత్యాగ్రహ సమరంలో స్త్రీలు, విద్యార్థులుకూడా ఎక్కు
వగా పాల్గొని చెరసాలల కేగిరి. ఈ సత్యాగ్రహములో సత్యా
గ్రహులు ప్రభుత్వముయొక్క దుష్పరిపాలనమును ధిక్కరించి
ప్రభుత్వ ధాటికి ఎదురొడ్డినారు.

అచ్యుత్ సోదరుడు రావు అప్పటికే రంగములోని
కూడి జైలున కేగెను. తనమాతృదేశంలో తనకండ్ల ఎదుట
యింతటి ప్రభావంతమైన స్వాతంత్ర్యోద్యమం జరుగుచుండ,
స్వాతంత్ర్యపిపాసులు అచ్యుతపట్వర్ధను చేతులు ముడుచు
కొని, తనదేహమును జాగ్రత్తగా చేసుకొంటూ ఎట్లుసూ
రొప్పగలడు!

ఏమహాపట్టణమున భారతజాతీయ కాంగ్రెసు ఉద్భ
వించి భారతదేశములోని పల్లెపల్లెకు పాకెనో, ఏమహాపట్టణ
ము కాంగ్రెసు మహాసభ మూలపురుషులకు నిలయమై విరా
జిల్లెనో, ఏమహానగరము ఆగస్టు స్వాతంత్ర్యోద్యమమునకు
మూలకేంద్రమయ్యెనో, అట్టి మహానగరము బొంబాయిలో

శాసనోల్లంఘనోద్యమము అప్పట్లో బహిరంగముగా జరుగుచుండెను. పేటలలో ప్రచారము సాగించుటకు ఉమాశంకర దీక్షిత్ అజ్ఞాతముగ రహస్య పత్రికలను స్థాపించి నడుపుచుండెను. పట్వర్థన్ వెంటనే ఉద్రేకోత్సాహములతో స్వాతంత్ర్య రంగమున కురికి ఉమాశంకర్ దీక్షిత్ రహస్యోద్యమములో కలిసి పనిచేసి కారాగారమున కేగెను.

క్రమక్రమంగా ప్రభుత్వ దమన విధానాలన్నీ సత్యాగ్రహమునుచే విఫలమయినవి దేశములో స్వాతంత్ర్య సంచలనము చల్లబడజొచ్చెను. గాని యువకులలో మాత్రము ఉద్రేకము హెచ్చుగానే యుండెను. గాంధీజీ అంతలో రాజకీయోద్యమమును సాంఘికోద్యమముగా మార్చి సాంఘిక సమస్యలకు ప్రాధాన్యత యిచ్చెను.

అప్పుడు జైళ్లలోనున్న యువకులు తీవ్రాలోచనపరులై, ప్రపంచ రాజకీయాలను సింహావలోకనము చేయ మొదలు పెట్టిరి. ఆసమయంలో నిరంకుశ పాలన సాగిస్తున్న రష్యాలోని జారుప్రభుత్వమును కూలద్రోసి, మహాత్మాలెనిను ఆధిపత్యముక్రింద, రష్యాప్రజలు పోరాటముసల్పి ఎట్లు సామ్యవాద రాజ్యము స్థాపించినదీ యువకులు బాగుగా తెలుసుకొనిరి. ఆనాటియువకులు రష్యాలోని సామ్యవాద స్థాపనచే ఆకర్షించబడిరి. ప్రతియువకుడు రష్యానుగురించి, రష్యా జరిపిన స్వాతంత్ర్య పోరాటములను గురించి ఎక్కువగా

తెలుసుకొనుట మొదలుపెట్టిరి. 1930-31 భారతదేశ స్వాతంత్ర్య పోరాటాలు విఫలమగుటకుకూడా కారణాలు వెదకజొచ్చిరి. ప్రజలలో యుత్సాహము వ్యర్థము కాని, అది పొందు వస్తువులు లేని పద్ధతి లేనట్లు తెలుసుకొనిరి. ప్రతి వారు "స్వరాజ్యం" కావలెనని ఉపన్యాసాలిస్తూ బంగళాలను బయలుదేరినవారేగాని, "స్వరాజ్యం" అన్న పదమునకు ఒక నిర్దిష్టరూపము నివ్వలేక పోవుచుండిరి. ఇట్టి సందర్భ సమయంలో యువకులు ఎల్లరను ముందుకు నడిపించుటకు నడుముకట్టిరి. జైలులలో కన్న స్వాతంత్ర్యోత్సాహము ఒక క్రియాత్మకమైన మార్గములో పెట్టవలెనని తలంచిరి. స్వాతంత్ర్య పోరాటంలో రహస్య సంఘముల నడపించి, సామ్యవాద స్థాపనకు పూనుకొనవలెనని తలంచిరి. ఈ సిద్ధాంతములు క్రమక్రమముగా యువకులందరిలోను ప్రచారము సాగ మొదలు పెట్టెను.

ఈ సామ్యవాదసిద్ధాంతములన్నింటికీ నాసిక్ జైలు ప్రధానకేంద్రమయ్యెను. యువకతేజము మూర్తీభవించిన స్వాతంత్ర్య వీరులు జయప్రకాశనారాయణ, అచ్యుతపట్వర్ధన్, అశోక మెహతా, మసానీ మొదలగు నాయకులంతా ఈ సామ్యవాదసిద్ధాంతములకు నాసిక్ జైలులో ఒక నిర్దిష్టరూపమును తయారుచేసి, నిర్వహించిరి.

పిమ్మట 1934 మే నెలలో పాట్నాలో అఖిల భారత కాంగ్రెస్సు సమావేశమై శాసనోల్లంఘనోద్యమమును విర

మిస్తూ, శాసనసభా ప్రవేశమునకు దోహదమిస్తూ తీర్మానించింది. ఆసమయమునందే పాట్నాలో జయప్రకాశు, అచ్యుతపట్వర్ధన్. ఆచార్య నరేంద్రదేవు మొదలగు యువకబృందమంతా. ఆచార్య నరేంద్రదేవు అధ్యక్షతను సమావేశమై కాంగ్రెసు మితవాద పంథాను తీవ్రంగా విమర్శించి, కాంగ్రెసు సోషలిస్టుపార్టీని స్థాపించి, యువకులకు ఒక కార్యక్రమము నిచ్చిరి.

పాట్నాలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు సమావేశములో యువకసింహము అచ్యుతపట్వర్ధను కాంగ్రెసు పెద్దల కార్యక్రమమును కఠినంగా విమర్శిస్తూ, నిప్పులు గ్రక్కుతూ ఉపన్యాసమిచ్చెను. కాంగ్రెసు నాయకులు గత స్వాతంత్ర్యపోరాటాలలో చేసిన పొరబాటులను వ్రేలెత్తి చూపించి, "రాట్నము—ఖద్దరు" వల్ల స్వరాజ్యము వచ్చునని తనకు ఏమాత్రము నమ్మకము లేదని. ధైర్యముతో తన అభిప్రాయమును వెల్లడించగలిగెను. ఈని ఉద్రేకపూరితమైన ఈ ఉపన్యాసములు కాంగ్రెసునభ్యులకు చాలమందికి ఆశ్చర్యమును కలిగించెను.

తర్వాత 1936 లో పండితజవహర్లాల్ నెహ్రూ అధ్యక్షతను అఖిలభారత కాంగ్రెసు కమిటీ లక్నోలో సమావేశమయ్యెను. ఆ కాంగ్రెసు మహాసభలో కూడా పట్వర్ధను కాంగ్రెసు కార్యక్రమమును విమర్శిస్తూ ఉపన్యసించెను. జవహర్లాల్

నెహ్రూగారియువకుల ఉత్సాహమును కట్టిపుంచి యువకుల తోడ్పాటులేనిదే తాను స్వాతంత్ర్యరథమును ముందుకు తీసుకొనిపోలేనని తెలుసుకొని, తాను నిర్మించబోయే అ. భా. కాంగ్రెసు కార్యవర్గములోనికి ముగ్గురు సామ్యవాదులను తీసుకొనెను. వారు ముగ్గురు జయప్రకాశనారాయణ, ఆచార్య నరేంద్రదేవు, అచ్యుత్ పట్వర్ధనుగార్లు, కాంగ్రెసు కార్యవర్గంలో తానొక సభ్యుడుగా నున్నట్లయిన కాంగ్రెసు మితవాద ధృక్పథమును నిశితవిమర్శ గావించుటకు అవకాశ ముండదనియు, అందుచేత తానీపదవిని అంగీకరించుటలేదనియు వినయపూర్వకంగా తన సహచరులకు తెలియజేసెను. పట్వర్ధన్ కార్యదీక్ష ఎంత నిస్వార్థమైనదో ఈ చిన్న విషయమువల్ల తెలియుచున్నది. కాంగ్రెసు కార్యవర్గసభ్యత్వమునకు ఆహ్వానము వచ్చునప్పటికి పట్వర్ధనువయస్సు ముప్పది సంవత్సరములు మాత్రమే.

ప్రపంచములోని స్వాతంత్ర్యపోరాటసంస్థలలో అత్యుత్తమ సంస్థగా ఎన్నబడి భారతదేశముయొక్క ఏకైక స్వాతంత్ర్య మహాసభగా గుర్తించబడినట్టి కార్యవర్గములో సభ్యత్వము పొందుట భారతప్రజలలో ఒక గౌరవచిహ్నము. కాని సర్వోర స్వాతంత్ర్యలక్ష్యమే తన జీవితాదర్శముగా పెట్టుకొన్న పట్వర్ధన్, అంతవరకు ఎవరూ అంతచిన్నవయస్సులో పొందని గౌరవము తనను వరించినను, పదవీవ్యామోహమునకు లొంగక క్షమాపణపూర్వకంగా ఆపదవిని విడిచిపెట్టెను.

1939 సెప్టెంబరు నెలలో ద్వితీయ మహాసంగ్రామము ప్రారంభమైనది. బ్రిటిషువారు భారతీయుల అనుమతిలేనిదే భారత దేశమును ఈయుద్ధములోనికి దింపిరనియు, అహింసా సిద్ధాంతములపై ఆధారపడియున్న భారతదేశమును యుద్ధములోనికి దించరాదనియు, ప్రజలను ఈయుద్ధంలో పాల్గొనరాదని అహింసాపూర్వకముగా ప్రచారముచేసుకొనుటకు వాక్స్వాతంత్ర్యహక్కు నీయవలసినదనియు గాంధీమహాత్ముడు వైస్రాయియగు లిన్‌లిత్‌గో ప్రభువును కలుసుకొని మాటలాడి విఫలుడాయెను. అన్ని రాష్ట్రములలోని కాంగ్రెసు మంత్రివర్గములచేత రాజీనామా నిప్పించెను.

గాంధీజీ కేరొక మార్గము తోచక వైస్రాయికి ఒక దీర్ఘమైన లేఖ వ్రాసి అక్టోబరు 8వ తేదీన అభినవబుద్ధుడు వినోబ భావేచేత వ్యక్తి సత్యాగ్రహము ప్రారంభింపజేసెను. క్రమక్రమముగా మాజీమంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శులు, శాసన సభ్యులు, ఈసత్యాగ్రహములో పాల్గొని యుద్ధ ప్రతికూల ప్రచారమును సాగించి కారాగారముల కేగిరి.

ఈ వ్యక్తి సత్యాగ్రహము ప్రజాపోరాటము కాజాలదని కమ్యూనిస్టులు పెదవి విరిచినప్పటికీ శాసన సభ్యులతో కూడుకున్న ఈ సత్యాగ్రహము ప్రపంచాన్నంతా కలవరపరచింది.

కమ్యూనిస్టులు కాంగ్రెసు మహాసభ ప్రారంభించిన

ప్రజా పోరాటాలన్నిటినీ విమర్శిస్తూ ప్రతి పోరాటంలోను కాంగ్రెసుకు ఎదురు తిరిగినవారే.

గాంధీమహాత్ముడు హిందూ ముస్లిం సఖ్యత లేనిదే స్వాతంత్ర్యము పొందుట అసంభవమని గుర్తించి, హిందూ ముస్లిం సమైక్యత కొరకై రాయబారాలు జరుపుతున్న మొదటి రోజులలో, "ముస్లింలీగు స్వాతంత్ర్య నిరోధకసంస్థ. దానితో రాజీ బేరాలు పనికిరావని" ప్రచారం సాగించారు. గాంధీగారు ఉప్పు సత్యాగ్రహము ప్రారంభిస్తే, కమ్యూనిస్టులు ఈ సత్యాగ్రహాన్ని గురించి "ప్రజల పోరాటశక్తిని తగ్గించడానికి పెట్టే మత్తుమందు" అని ప్రచారం సాగించారు. 1939 లో గాంధీజీ సారధ్యము వహించి నడిపిన వ్యష్టి సత్యాగ్రహమును పూలదండల సత్యాగ్రహమని ప్రచారం చేశారు. 1942 ఆగస్టులో జరిగిన స్వాతంత్ర్య మహోద్యమాన్ని, ఆగస్టు అల్లరులనీ, జపాను ఏజంట్లు, పంచమాంగ దళంవారు, గూండాలు కలసి చేస్తున్న దౌర్జన్య చర్యలనీ ప్రచారం సాగించారు. ప్రజానురంజకంగా ప్రజలను పరిపాలన సాగించుచున్న కాంగ్రెసు మంత్రివర్గాలపై, కార్మికులలో సమ్మెలను లేవదీసి దండెత్తసాగారు. ఈ విధంగా కాంగ్రెసు ఉద్యమాలలో కమ్యూనిస్టులు పాల్గొనకపోవుట ఎప్పుడూ ఉన్నదే.

ప్రపంచ యుద్ధ సన్నాహాలకు అసమ్మతి సూచకంగా భారతదేశం ప్రారంభించిన వ్యష్టి సత్యాగ్రహపు రోజులలో

అచ్యుతపట్వర్ధను, అశోక మెహతాగార్లు జెలులో ప్రత్యక్షమైరి. ఆ రోజులలో వీరిరువురు కలసి "కమ్యూనల్ ట్రైయాంగిల్ యిన్ ఇండియా" అను ఉద్గ్రంథము నొకదానిని రచించిరి. ఈ మహాగ్రంథము మహాదేవ దేశాయివంటి ప్రముఖుల మన్ననల నందెను.

1942 ఏప్రిలులో క్రిప్సు రాయబారము విఫలమైన తర్వాత గాంధీజీ కొంతకాలం మౌనం వహించి తర్వాత విచ్చిత్తినట్లు బ్రిటిషువారి నుద్దేశించి "క్విట్ ఇండియా" (భారత దేశమునుండి వెడలిపొండి) యని అరచినాడు. 1942 ఆగస్టు 7 వ తేదీని బొంబాయినగరంలో అఖిల భారత కాంగ్రెసు సమావేశమై అంతిమ స్వాతంత్ర్య పోరాట సన్నాహాలు చేయ మొదలుపెట్టింది. బ్రిటిషువారిని భారత దేశమును ఎదలి వెళ్ళిపోవలసినదని కోరుతూ, తుది హెచ్చరిక యిచ్చుటకు గాంధీమహాత్మునకి కాంగ్రెసు నాయకులు సర్వాధికారాలు సమర్పించారు. గాంధీమహాత్ముడు అనాడు కాండవశక్తి ప్రకాశమయ్యేటట్లు గంభీరోపన్యాసమిచ్చెను. ఆనాడు ఆసమావేశావరణమంతా ఉద్రేకపూరితమై విప్లవజ్వాలలతో నిండియుండెను. బ్రిటిషువారిని భారతదేశము నుండి వెడలగొట్టుటకు, ప్రతి భారతీయుడు "కర్తవ్యమో—మరణమో" (డు ఆర్ డై) ఆలోచించుకొని కార్యరంగమున కురకవలెనని గాంధీజీ అనాడు సందేశమిచ్చెను. తెల్లవా

రితే తొమ్మిదవ తేదీ కాంగ్రెసు కార్యవర్గము చేసిన చారిత్రాత్మకమైన ఆగస్టు తీర్మానము తొమ్మిదవ తేదీన జరుగబోయే అఖిల భారత కాంగ్రెసు కమిటీ యందు ఆమోదింపబడ వలసి యున్నది. కాని ప్రభుత్వము కళ్లుకుట్టాయి. ఆ సమావేశం లోని స్వాతంత్ర్య కోలాహలానికి బెదిరింది. రాత్రికి రాత్రి బ్రిటిషు ప్రభుత్వము కాంగ్రెసు కార్యవర్గ సభ్యులను, గాంధీ మహాత్మునిని అరెస్టు చేసి బందిఖానాలలో పెట్టుటకు ఎక్కడకో తీసుకొనిపోయినది.

ప్రజలు నాయకత్వము లేని అంధకారములో బడి తమ ప్రాణసమానముగా చూచుకొనుచున్న గాంధీజీ కొరకు వెదక నారంభించిరి. భావి కార్యక్రమము కొరకు, నాయకత్వము కొరకు ఎదురుచూచుచున్న ప్రజలపై ప్రభుత్వము, విషవాయుప్రయోగము, లాఠీచార్జీ, తుపాకిగుండు ప్రేల్చుట మొదలగు సాహస కృత్యములు సలిపి, నిరాయుధులగు ప్రజలను ప్రభుత్వము రెచ్చగొట్టెను.

గాంధీగారి "కర్తవ్యమో— మరణమో" అను సందేశము ననుసరించి, ప్రజలు ప్రభుత్వబలమును ఎదుర్కొనిరి. తర్వాత గాంధీగారు ఆక్రిందరోజున యిచ్చిన ఉపన్యాసమునే ఆనాటి ప్రజలు కార్యక్రమముగా తీసుకొని ప్రభుత్వముతో పోరాడుటకు సంసిద్ధులైరి. గాంధీగారి అరెస్టుకు పూర్వము బాలకృష్ణ శర్మగారు గాంధీవద్దకు వెళ్లి, 'యింతకూ మాకు

యిచ్చిన కార్యక్రమమేమిటని" ప్రశ్నించిరి. అప్పుడు గాంధీగారు కోపముతో, "నా ఉపన్యాసమంతా కార్యక్రమమే. నా ఉపన్యాసమును అర్థంచేసుకోలేనివారిని నమ్ముకొని, ఎట్లా యుద్ధం చేసేది" యని అన్నారు. ఉద్భావనగర్భితమగు గాంధీగారివాక్యమే. కార్యక్రమముగా గ్రహించి, ప్రజలు ప్రభుత్వముతో ప్రత్యక్ష పోరాటమునకు దిగినందున దేశమంతటా విప్లవజ్వాలలు అంటుకొన్నాయి. ఎక్కడ మాదిరి నా స్వాతంత్ర్యపిపాసా రక్తసిక్తమైన బొంబాయిలో సుమారు 7 రోజులు ప్రభుత్వము లేకుండా పోయినది. మద్రాసు రాష్ట్రములోని 1 జిల్లాలకు 6 జిల్లాలలోను, సంయుక్త రాష్ట్రములోని 16 జిల్లాలకు 13 జిల్లాలలోను, ఆంధ్ర, అస్సాం, బెంగాలు మొదలగు యితర రాష్ట్రాలలో కొన్ని జిల్లాలలోను బ్రిటిషు ప్రభుత్వ పరిపాలనకు ప్రజలు తాత్కాలిక స్వస్తి చెప్ప గలిగిరి.

ఆగస్టు 9 వ తేదీ మొదలు 1942 డిసెంబరు 31వరకు ప్రభుత్వంవారి దౌర్జన్యకార్యముల ఫలితములను గురించి, సెంట్రలు అసెంబ్లీలోని హోంమెంబరు ఈదిగువ వివరముల నిచ్చెను.

| | |
|---|---|
| అరెస్టు గావింపబడినవారు— | 60,229 |
| డిఫెన్సు చట్టంక్రింద జైళ్ళలో మగ్గుతున్నవారు— | 18,000 |

| | |
|---|---|
| మిలిటరీ, పోలీసుల కాల్పులవల్ల మరణించినవారు— | 940 |
| తుపాకీ కాల్పులవల్ల గాయపడినవారు— | 1630 |
| మిలిటరీదళసహాయంతో గైకొనబడిన ప్రదేశములు— | 60 |
| పోలీసువారు తుపాకులు పేల్చవలసివచ్చిన సంఘటనలు— | 538 |
| విమానములద్వారా మరతుపాకులు పేల్చిన ప్రదేశములు— | 5 |

భారత కాంగ్రెసు సోషలిస్టు పార్టీనాయకులు జయప్రకాశనారాయణ, అచ్యుతపట్వర్ధను, రామమనోహరలోహియా, అరుణా అసఫాలీ మొదలగు వారు రహస్యమార్గాల ద్వారా విప్లవాన్ని సాగిస్తూ, బ్రిటిషు దేశాన్ని ఒకత్రిమ వద్ధతిలో పెట్టగలిగిరి. అచ్యుతపట్వర్ధను ప్రభుత్వ కంటబడకుండా ఈ సమయంలో నిర్వహించిన పాత్ర చరిత్రకే నూతనది చెప్పవచ్చును. పట్వర్ధను నాయకత్వమున ప్రజలు సతారా జిల్లాలో నమూరు రెండు సంవత్సరములు బ్రిటిషు ప్రభుత్వమును వెడలగొట్టి, తామే ప్రభుత్వభారము నిర్వహించుకొంటూ వచ్చగలిగిరి. అచ్యుత్ రహస్యముగా "క్విట్ ఇండియా" పత్రికను వ్రాసి దేశమంతటా వెదజల్లెను. ఈ అజ్ఞాతవాససమయంలో అచ్యుత్, రామ

మనోహరలోహియా, ఉషామెహతాలు కలసి రహస్యరేడియోద్వారా దేశమంతటా ప్రచారముచేసిరి. కాని తుదకు ఈరేడియో రహస్యము ప్రభుత్వవారికంటబడి పట్టుబడెను. అచ్యుత్ సహచరులుగాయుండి పనిచేసిన జయప్రకాష్, లోహియాగార్లు ప్రభుత్వమువారిచే అరెస్టు గావింపబడిరి. ఇంక మిగిలినవారు అచ్యుత్, అరుణా, సుచేతలే. వీరువురు తుద వరకు ప్రభుత్వమును ఏదోవిధంగా రహస్యంగా ఎదుర్కొంటూ విజయము గాంచగల్గిరి. ప్రభుత్వమే చివరకు విసిగి వీరిపైనున్న అరెస్టువారంట్లు ఉపసంహరించుకొనెను.

అచ్యుతపట్వర్ధన్ అజ్ఞాతవాస సమయంలో ప్రత్యేకంగాచేసిన ఘనకార్యము సతారాజిల్లా స్వాతంత్ర్యపోరాటమే. అక్కడ అంతవరకు యున్న బ్రిటిషుప్రభుత్వమును కూలద్రోసే శక్తితో పెకలించి ప్రతిసర్కారు (ప్రజాప్రభుత్వము) ను నిర్మించి పాలించెను. మహారాష్ట్రప్రజలకు పట్వర్ధను తరచు శివాజీవంటి వీరకృత్యములనుగురించి ఉపన్యాసములద్వారా తెలుపుచుండెడివాడు. రెండుసంవత్సరములు గడిచిన తర్వాత అకస్మాత్తుగా మిలిటరీగుంపులు సతారాజేరి, ప్రజలను నానా భీభత్సముచేసి, చివరకు సతారాను వశపరచుకొనెను. కామ్రేడ్ పోలిబాస్లేవారా అజదహిందుఫౌజు న్యాయవిచారణకు వలయుభోగటాకొరకు సతారా వెళ్ళినప్పుడు బ్రిటిషు ప్రభుత్వము అక్కడ ప్రజలనుపెట్టిన హింసలు, దారుణాలు మొదలైన యదార్థపరిస్థితులు తెలుసుకొని ప్రకటించెను.

ప్రభుత్వము సతారాను వశపరచుకొనవచ్చు. వ్యక్తులను హింస పెట్టి లొంగదీయవచ్చు. కాని ప్రజలలోని స్వాతంత్ర్యాగ్నిని మాత్రము ఏప్రభుత్వము వశపరచుకోలేదు. ప్రజావిప్లవ శక్తులను ఏప్రభుత్వమూ నాశనము చేయలేదు.

ఆగస్టు ఉద్యమఫలితమును రూపాయి, అణా, పైసలలో కొలిచిచెప్పుటకు వీలులేదుగాని,నిస్సందేహంగా ఆగస్టు ఉద్యమంవల్లప్రజలలో స్వాతంత్ర్యసంచలనము అద్భుతముగా జరిగింది. ప్రజలు రాజకీయంగా పంచసంవత్సరాలు ముందుకు వెళ్ళగల్గారు. ఆగస్టు ఉద్యమంలోని గొప్పవిశేషమేమంటే, ఈ ఉద్యమాన్ని అన్నిపార్టీలు హర్షించాయి— ఒక్క కమ్యూనిస్టు పార్టీ తప్ప—

కారణం? ప్రజాయుద్ధ నినాదంద్వారా కాంగ్రెసు కార్యక్రమమును త్రోసిరాజనడమే వారిపంథా.

అచ్యుత పట్వర్థను అజ్ఞాతవాసంలో నున్నప్పుడు ఒక వింతసంఘటన జరిగింది. "అచ్యుత్‌ను పట్టిచ్చినవారికి అయిదు వేల రూపాయలు బహుమాన మీయబడునని" ప్రభుత్వము ప్రకటించింది. పట్వర్థన్‌ను ఏలాగైనా పట్టుకొని ప్రభుత్వానికి అప్పగించి బహుమానము పొందవలెనను ఆశతో ఒక పోలీసుఆఫీసరు, కొంతపోలీసుదళంతో, సతారాలోని అనుమానమైన గ్రామాలన్నీ వెదకి చివరకు నిరాశతో తిరిగి వెళ్ళిపోవుచుండెను. ఈపోలీసు ఆఫీసరు ఎక్కి వెళ్ళిపోతూన్న రైలు

లోనే అచ్యుతపట్వర్ధన్ కూడా ఎక్కి కూర్చుండెను. ఆరాత్రి సమయంలో తెలియని పోలీసు ఆఫీసరు బెర్తెక్కే కూడా కూర్చొనెను. కాని పోలీసు ఆఫీసరు అచ్యుత్‌ను గుర్తించలేక పూనాలో దిగులు మొగంతో దిగిపోయెను. ఇట్టి సంఘటనలు అచ్యుత్ రహస్య జీవితసమయంలో అనేకం జరిగినవి.

వైస్రాయి వేవెలుప్రభువుయొక్క సిమ్లా సభసమ్మా హానసమయంలో అచ్యుతపట్వర్ధను సతారాలో ఒక బహిరంగ సభలో ఉపన్యసించుచుండెను. అజ్ఞాతవాసజీవితం గడుపుతూ, బొంబాయిలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు సమావేశమునకు హాజరయ్యెను.

1945 డిసెంబరు 11 వ తేదీని అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గము నాగు సమావేశమై, ఆగస్టుఉద్యమం, అజాద్ హింద్ ఫౌజు మొదలు అవలంబించిన కాంగ్రెసు వైఖరి వల్ల కాంగ్రెస్ అహింసాసిద్ధాంతమును గురించికొన్ని అపోహాలు కలిగినవని వాటిని తొలగించు ఉద్దేశముతో, అహింసా సిద్ధాంతమును గురించి ఒక తీర్మానము చేసింది. ఆ తీర్మానములో కాంగ్రెసు పెద్దలు అవలంబించిన వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ, అచ్యుతపట్వర్ధన్, అరుణ అసఫాలీగార్లు కలిసి కాంగ్రెసు అధ్యక్షునిపేర ఒక పెద్దలేఖను వ్రాసిరి. ఈలేఖ కాంగ్రెసు చరిత్రలో ఒకప్రాధాన్యత వహించగలదని చెప్పవచ్చును. ఈ

లేఖలో ఆగస్టు ఉద్యమం మొదలు నేటివరకు జరిగిన కాంగ్రెసు కార్యకలాపములను వర్ణించిరి. అజ్ఞాతవీరులు తమరహస్య జీవితసమయాలలో అవలంబించిన వైఖరి కూడా యిందు స్పష్టము చేయబడినది.

# లేఖ

మౌలానా సాహేబుగారికి—

అయ్యా,

కాంగ్రెసు కార్యసంఘంవారు 1945 డిసెంబరు 11 వ తేదీన అహింసా విషయమై చేసిన తీర్మానం మేము జాగ్రత్తగా చదివాము. ఈగడిచిన మూడేండ్ల సంఘటనలను తిలకించుకొని వాటి దృష్ట్యా తీర్మాన తాత్పర్యాన్ని గురించి దీర్ఘంగా ఆలోచించాము. ప్రకృతి ననుసరించు విధానానికి అనుగుణంగా అందులో ఉద్ఘాటించి చెప్పబడిన్ని, యింకా ముందుముందు భారతీయులు తగుల్కొనే భవిష్యత్ సంఘర్షణానికి అనుగుణంగా సదరు తీర్మానానికి గల సంబంధమును మేము బాగా తరచినాము. ఆతీర్మానానికి తోడుగా మీరు పత్రికా ప్రకటన మూలంగా జేసిన వ్యాఖ్యానం వలన ఆవిధానాలు విద్యుక్తపథంనుంచి నిరూపితమైనది యింకా పటిష్ఠమైనది.

ఇతర సహచరులతోబాటు మాకు ఈగడచిన మూడేండ్ల కృత్యాలు కొన్నిటితో చాలా ప్రధానమైన సంపర్కమున్నది. కనుక ఈతీర్మానం వలన కాంగ్రెసు కార్యసంఘంవారి సువిచారితమైన వైఖరి ఆకృత్యాలకుసంబంధించి, నమోదైనప్పుడు అసందిగ్ధంగా మాసందర్భం నిరూపించుకొని,

మీరు కారాగారాంలో నున్నప్పుడు మేమనుసరించిన పద్ధతు
లకు చేసిన పనులకు మీ యంతట పూచీ వహించడం అవసరమవు
తున్నది.

——కాంగ్రెసు ప్రముఖుల నిర్బంధానంతరం "..........
దారి చూపే నాధుడు లేక ప్రజలు.......యించుమించుగా తమ
కు తోచినట్లు ప్రవర్తించారు" అని ఆతీర్మానం మొదటి పే
రాలో ఉంది. ఇది నిజస్థితిని పూర్తిగా సరిగా తెలుపడం
లేదు——

మీ నిర్బంధానంతరము వివిధ రాష్ట్రాలనుండి బొంబా
యిలో పది పన్నెండుగురు వర్కర్సు కాంగ్రెసు సంస్థలో బా
ధ్యతాయుత పదవులు గలవారు యుండిపోయారు. వారిలో
అట్టి సహచరులు అనేకులున్నారు. వీరికి గాంధి మహాత్ముని
సత్యాహింసాతత్త్వము ఎడగల భక్తిని శంకించడానికి లేదు.

ఇంకా అప్పటికి కైదు పడక 1942 ఆగస్టు 8 వ తేదీ
తీర్మానాన్ని అమలు జరుపవలెననే యావలో యున్నట్టి వే
లాది కాంగ్రెసు వర్కర్సుకు మేమనుసరముసుకొన్న ఉద్య
లను అందజేసి వ్యవస్థాపనం, ఇదితర సహచరులతో కాపాడిం
చిన పూచి మాది. తోసుకు వస్తున్న బ్రహ్మాండమైన శక్తు
లకు ఏదో కొంత నడక మార్గము చూపవలసిన అగత్యము
కద్దని మేమందరము గ్రహించాము.

ఉత్తర్వులు, ఆజ్ఞాపనలు, విజ్ఞాపనలు, జరిమానాలు,

రోజువారీ హెచ్చరికలు ఇవి కాంగ్రెసు రేడియోలో ప్రసారమైనవి. ఎప్పటికప్పుడు అఖిల భారత కాంగ్రెసు పేరిట ఇంచుమించు మీఅక్రస్తు అనుసరించి మొదలు జారీ అవుతూ వచ్చినవి.

మా చర్యలను గురించి మేము చెప్పుకుంటున్నామంటే యింతకాలము అఖిల భారత కాంగ్రెసు పేరిట ఏర్పాటయి అమలైన పద్ధతులేవేవి యున్నవో వాటికి మా స్వంత జవాబుదారీ చెప్పుకోవలెనని ప్రస్తావించుచున్నాము. అలాటి జవాబుదారీని పైన వేసుకొన్నందుకు మాకుగల అధికారమేమనే ప్రశ్న ఎన్నడూ కలుగనే లేదు. మన ప్రజా బాహుళ్యం హృదయపూర్వకంగా మాకు తోడ్పడింది.

“స్వతంత్ర జనులుగా నడచుకొండన్న’ కాంగ్రెసు ఆదేశం విని ప్రజలు తమంత తాముగా ప్రవర్తించిన విధము యిటీవలి చరిత్రలో చాల గొప్పవిశేషము— ముందుకు విరుచుకు పడుతున్నవారు తిరుగుబాటు మార్గము అవలంబించగానే భయమెరుగని కార్యసాధకమైన ఉపదేశంకోసం వెంపర్లాడారు. భయంకర పరిపాలనలో ఎంతవరకు వీలైతే అంతవరకే సంఘటన బరచమని ప్రజలు కోరారు. కొంతకాలం వారిప్రతిభ అమోఘమై నడిచింది. తెల్లవాడి రాజ్యశక్తిని, అన్ని మారణోపాయాలను అతిక్రమించి పైకెగసింది. రవాణా వగైరా వ్యత్యస్తం చేయడం, రహస్యవిధానం, సాంఘిక జ

హిందూస్థాన్ లో తీవ్ర [illegible] ప్రాంతాలలో [illegible] ప్రభుత్వాధికారం మీద పిడుగు పడ్డదానికి నిషేధ ఉత్తర్వులు జారీయై నవి. కరపత్రాలు ఆలాంటి సాహిత్యానికి ఆమోదించ బడింది.

అహింసా విషయమై కాంగ్రెసు విధానము ప్రధా నంగా వ్యావహారికమైనది. వ్యవహార యోగ్యతను చూచు కొని ఆ హద్దులలో కాంగ్రెసు అప్పుడప్పుడు అహింస శక్తుల అవకాశాన్ని [illegible] స్తూ వచ్చింది. గాంధీ ప్రబోధిత మైన [illegible] చే కేవలం [illegible] కాంగ్రెసు [illegible] ఘనము పూర్తిగా మన్నించ నిరాకరించింది. ఈ మూలకాధారంగా [illegible] తీర్మానాలే యున్నవి. గాంధీజీ ఆత్మవిచారణానుగతంగా నూతన సంఘ శ్రేయస్సుకు గాను [illegible] పార్థములకు మేమే [illegible] ధముగా చరించి వారి [illegible] కి లోనైనాము. కాని వీటిని మేము అంగీక రించామంటే [illegible] ధానంగా వ్యవహారికమున్నా, స్వేచ్ఛా ధీనమున్నా, [illegible] యున్నది. అన్యాయపు వ్యవస్థను జరిగించే మనుష్యులలోనే కాక, [illegible] వ్యవస్థపైనే ధర్మయుద్ధం చేస్తున్నామని మేము గ్రహిస్తున్నాము. అహింసనుగూర్చి మేము నొక్కి చెప్తున్నామంటే, ఈ చెప్పిందే దాని సారమని మా భావము. జీవులున్నా, వ్యక్తులున్నా, వస్తువులున్నా మన్నించవలసినదే దా దాన్ని బట్టి నిర్ధిస్తున్నది.

ఈ సంగతులను కాంగ్రెసు ముగ్గురిలో జారీగావచ్చే వృత్తాంతాలన్నింటిలోను నొక్కి చెప్పవలసినది. నిశ్చితకంగా

సిపాయిలు, పోలీసులు ఎత్తి వచ్చినప్పుడు తేలికగా నిభాయించలేని సందర్భాలు కలుగుతవి. నిరోధించేవానికి అట్టి పరిస్థితులలో రెండే మార్గములున్నవి. చేతనవుననిపించిన విధానంగా యావచ్ఛక్తితోను నిరోధించడము లేదా లోబడి పోవడము. ఎంత విషమ పరీక్షా సమయము వచ్చిన లోబడి పొందని చెప్పి, కాంగ్రెసు పేరు ఎన్నడు కళంకపర్చలేదు. 1942 జూలైలో కాంగ్రెసు కార్యవర్గము చేసిన తీర్మానము నుంచే మాకు బోధపడింది. అందులో యిలా ఉంది. "ఎవరు పైకి ఎత్తివచ్చినా నిరోధించి తీరవలసిందే. అలాగాక ఏవిధంగానైనా లోబడిపోయినట్లయితే, భారత ప్రజలు భ్రష్టులైనట్లేను; వారి దాస్యం సాగుతున్నట్లే, జపానుగాని ఏ పరాయి రాజ్యంగాని దేశం మీదికి .... ఎత్తివస్తే నిరోధక శక్తిని కలిగించవలెనని కాంగ్రెసు ఆతురత పడుచున్నది." యని అతీర్మానము నందున్నది. ఇంతేగాక పోలండు దేశపు నిరోధక చర్యను గూర్చి గాంధీజీ చెప్పిన ప్రసిద్ధ వాక్యాలను కూడా మేము గ్రహించాము. కొన్ని పరతులకు లోబడి అస్త్ర శస్త్రాలతో సాయుతా అవుతావున్న మాట మా మనస్సులలో యింకా నిన్న మొన్నటి మాటగానే జ్ఞాపకం వస్తోంది. ఇంతేగాక బర్మాను ఇండోనేషియాను తిరిగి గెలుచుకోవడమే యుద్ధావశిష్టమైనప్పుడు, వైస్రాయి కార్య నిర్వాహకవర్గంలో మీవిధుడల అనంతరం

చేరడానికి ఒప్పుకున్నప్పుడు కాంగ్రెసు పద్ధతికి యీపోకడ విభిన్నమనే ఆస్కారమెక్కడాలేదు. అంతేగాక బ్రిటిషు వారితో ఏకమైనప్పుడు, కొన్ని కృత్యాలు సమ్మతమని అదే కృత్యాలు బ్రిటిష్ వారిచేత ప్రయోగించబడితే ధూష్యమని కొంచెం విడ్డూరమేమైనా అనుకోబుద్ధి వేస్తోంది. ఇంతకు కొన్నికొన్ని సంగతి సందర్భాలలో వ్యావహారికంగా కూడా నిజమైన భేదబుద్ధికి వీలుంటుంది. మేమింతవరకు చెప్పినదల్లా మా కారాగారవాసమప్పుడు జరిగిన కృత్యాలకే సంబంధించియుంది.

అయితే విచారితమైన మానిశ్చయబుద్ధి ఈ తీర్మానంలో మాకెదురు వస్తున్నప్పుడు మామీదపడకతప్పని జవాబుదారీ మేముపైన వేసుకొనడం విహితమనిపిస్తుంది. స్వతహాగా బ్రహ్మాండమైన శక్తులు వెల్లివిరిసిన సంగతి నిస్సంశయమే. దీనిని కొంచెపరచే యుద్దేశంలేదు. కాని ప్రజాసంఘటనాశక్తి అపారంకాగా, సంఘటనాత్మకమైకొద్ది మోతాదులను మేము బుద్ధిపూర్వకంగా ప్రయోగించాము. లేనట్లయితే, ఈపూర్వశిక్షణలేని మహాసంరంభం నెలలలోకాదు- కొద్దివారాలలో దిగజారిపోయేది.

పరమభారీగా అహింసాపద్ధతిని ప్రజాసమరం ఉపక్రమించడానికి నిశ్చయించుకొన్నట్లు కాంగ్రెసు చాటించిచెప్పింది. "స్వాతంత్ర్యంకోరి అందుకు ప్రయత్నించే భారతీ

యుడు ప్రతివాడు "తనకుతానే, మార్గదర్శకుడు కావాలి. విశ్రమించే మజిలీలు లేనట్టి కఠినమార్గములు మెట్టుతూ వుండాలి" అని నిర్దేశింపబడింది. కాని ఎవరికి వారే చొరవజేయగలరని సంఘటించుకోగలరని చెప్పడానికి వీలులేదుగదా! ఈ కనబడేలోపాన్ని కాంగ్రెసువారు కొందరు పూరించవలసి యున్నది.

మీరు హాజరులేనప్పుడు అజ్ఞాతవాదికము సముపార్చడానికి బద్ధప్రయత్నము చేసిన సంగతిని మీరు కావాలని విస్మరించారు. అంతేగాక పర్యాప్తమైన నిరోధకకార్యాలు అహింసావిధానముతో పొందిక పడవనికూడా మీరు గట్టిగా చెప్పారు. ఇందులో మాకు రెండు వీలులు చిక్కుతున్నవి. జరిగినదంతా ప్రజల తిరుగుబాటుయొక్క స్వచ్ఛందప్రేరణ వల్ల జరిగిందనీ, అందులో మేమెవరమో అనామక కూటకమని చెప్పి యికముందుకు తెలుసుకోగలందులకై పని జరిగిపోయిన తర్వాత మీరుచెప్పిన తీర్పుగా మేమెంచవచ్చును. లేదా మావంతు పూర్తి మాదికాదని చెప్పి మూగిగా మీతీర్పునంగీకరించవచ్చును. కాని ఈ తేలిక మార్గాంతరానికి నా అంతఃకరణ ఒప్పుకోకుండా యున్నది. మా కృత్యాలను విసర్జించివేస్తారని ప్రజాసంరంభపు న్యాయమైన గతికి మేము తీసిన అర్థంకాదంటారని మమ్మల్ని పదేపదే జాగ్రత్తయని హెచ్చరిస్తూండడము జరిగింది. అయినప్పటికీ ప్రజలకున్న నిరోధక

శక్తిని సమగ్రంగా నిలిపి సఫలంగా వ్యక్తం చేయడానికిన్నీ, ప్రజల స్వాతంత్ర్య సంకల్పాన్ని చైతన్యవంతం చేయడానికిన్నీ, ఏది పనికివస్తుందో అదే నిరోధానికి సవ్యమైనమార్గమని చెప్పి వ్యవహారరీత్యా ఒక్కటే పరీక్షగా పెట్టుకొని మేము అదే నిష్టతో సాగించాం.

మా ఈ మనోనిశ్చయాన్ని పునరుద్ఘాటించవలెనని మాకు అంతఃప్రేరణ తోస్తోంది. అదే ఈ నిశ్చయమునాధారంగా అందువల్ల కలిగే పర్యవసానాలకు తలొగ్గడానికికూడా లోపలనుంచి మాకు ప్రేరణ వస్తోంది. మనప్రజలమీద ఏ సిద్ధాంతరీత్యాను ఏ ప్రక్రియా వ్యవహారము మేము విధించలేము. సరేగదా మాకుగల వివేచనతో ప్రజలు స్వతహాగా చేసుకుంటూ వచ్చిన ఏర్పాట్లను పరిశీలిస్తూ వచ్చాము.

దూరదూరాల నిరోధం జరుగుతున్న ప్రాంతాలనుంచి తెలుసుకున్న సంగతులను అనుభవాన్ని చూచుకొని దూర దూరాల తిరుగుబాటు విజృంభంగా జరుగుతున్న తావులకు సమాచారం ముందించడానికి ప్రయత్నించాం. మా సత్తురువుల వలన వేలకొద్దీ జనం ప్రాణాలకు తెగించారు. అలా దారి చూపినందుకు మాపూచీ ఒప్పుకోకపోతే అపచారమవుతుంది. బ్రిటిషు వ్యవస్థపైన మేము సాగించిన యుద్ధమేదో మాన్వాతియుద్ధం కాదు. ఈ గడిచిన మూడేళ్ళ మహా కార్యాలున్నా స్వతహాగా ప్రోదితంగా అనుష్ఠానాలుతేం తథా

పతులుగా జరిగిన ఘటనాపరంపర అని చెప్పి కాంగ్రెసుకార్య సంఘంవారు తోసివేయడము జంకుగొంకులులేకుండా తాము స్వాతంత్ర్యోద్యమ పక్షపాతులౌతారనే మంచిపేరుతో అన్యాయం చేసుకున్నారు. సంఘటన పూర్వకంగాను కార్యనిర్వహణలోను పొరబాట్లు కలుగుననే సంగతి మేము గ్రహిస్తున్నా, మాదోషమేమో మాకు నచ్చటంలేదు.

పోతే యికకార్య సంఘతీర్మానంవల్ల వెంటనే కలిగే సందర్భమేమంటే ప్రజల తిరుగుబాటు కేవలం స్వతహాగా కలిగే ఆవేశాన్నిబట్టిఉంటుందనే సిద్ధాంతం సిద్ధిస్తున్నది. ఇది కేవలం భ్రాంతి. సంపూర్ణమైన తిరుగుబాటు ముహూర్తంలో ప్రాణాలు ఆహుతి యివ్వండని ఆదేశించేవారు భోగట్టాకు అజ్ఞాపనకు సమస్త నిరోధావకాశాల సమీకరణకు సంఘటన కుదిర్చి దుర్భేద్యమైన విధి నిర్దేశము ఏర్పాటు చేయవలసిన విధాయకం ఏర్పడుతుంది. అందులోని నిరోధక పద్ధతి ప్రధానంగా వికేంద్రీకరణమయినప్పుడు దీని అవసరం తగ్గకపోగా దాన్నిబట్టే సమస్తమూ ఉంటుంది. కనుక తిరుగుబాటు వ్యూహ విధానం గురించి నిజంగా ఏమి భేదాలున్నా యీప్రశ్నను తోసివేయుడానికి లేదు.

ఇది గ్రహింపు కాకపోయినందుననే సంఘటన రీత్యా పరిశుద్ధమైన చాతుర్యము ఉన్నప్పటికిన్ని నిరోధ సాధనాలను పునరుజ్జీవింప చేయడానికి ఒక ప్రక్కనుంచి ప్రయత్నించేస్తూ,

ఉత్సాహావేశము కలిగించవలసినది. పోయి, కేవలం ఉత్సాహం కలిగించే తలక్రిందులు ప్రయత్నంగా పరిణమించడం శోచనీయమై కనిపిస్తుంది. ఈ పద్ధతి చూస్తే ఈగడిచిన మూడేళ్ళలోను అజ్ఞాత పామర సాధకుని బుద్ధికై కూడా తెలిసిన గుణపాఠాలను గ్రహించలేని అసం వెల్లడి అవుతోంది. ఇతరులతో జేసి నిర్భయంగా జేసిన కృషిని కాదంటూ మరణించిన వారిని పేరులను స్తుతించడం సంపదని సంగతిగాయుండి యుత్సాహమున్న కార్య నిర్వాహణానికి సంధించకుండా చేస్తున్నది. ఈ బంధితనమే పూర్వము కాంగ్రెసును అనేక యోధులకు దూరం చేసింది. కనుక ఎక్కువ స్థిరంగా ఈ భారి సంగతులను పున: పరిశీలన చేయవలసిందని కోరుతున్నాము.

ఈ తీర్మానముయొక్క గడచిన యుదంతంపైన జరిగుచున్న కార్యాలకు హాని కలిగించుటయే గాక మన స్వాతంత్ర్య సమరముయొక్క ముందు యత్నాలకు ఎక్కువ ముప్పు తెచ్చిపెట్టును. కాంగ్రెసు సహాయ నిరాకరణమును ఒక విధంగాను, వేరొకట్లు అహింసా సిద్ధాంతమును ఉద్ఘాటించినది. ఇది విరుద్ధ చర్య. కాంగ్రెసు ఆమోదించక ముందే ఒక రాష్ట్రమునందు సామ్రాజ్యముయొక్క ఈ యుద్ధంతో సహాయ నిరాకరణ విధానము విడనాడబడింది. ఆ చర్యను కాంగ్రెసు ఖండించలేదు సరికదా కాంగ్రెసును

విడనాడి ప్రజల ద్రోహుల్ని చేరదీస్తోంది. దేశంలో గత మూడేండ్లు ప్రజలను నానాపాట్లు పెట్టినవారికి చేతులు కల్పినవారిని తిరిగి కాంగ్రెసులోనికి ఎట్టి సంకోచము లేక తీసుకొంటున్నారు.

ఈ తీర్మానము ప్రకారం పార్లమెంటరీ కార్యక్రమము అప్రధానమనియు, గాంధీగారి నిర్మాణ కార్యక్రమము ప్రధానమైనదనియు ఉన్నా కాని నేటి వ్యవహారాలు చూస్తే పార్లమెంటరీ కార్యక్రమము అనేతోక కాంగ్రెసు శరీరాన్నే ఆడిస్తోంది. త్వరలో అది జిన్నాను సంతుష్టిపరచుట, సామ్రాజ్యశక్తులతో సఖ్యతకూడా విధిలేని బాధలుగా సహించాలనే విధానంగా మారవచ్చు.

ప్రస్తుతం కాంగ్రెసు ప్రజాభిమానం ఉప్పెనలో తేలియాడుచున్నది. ఈ ఉత్సాహ బలాన్ని పార్లమెంటేతర కార్య విధానంలో ఉపయోగించే సూచనలు అగుపడవు. మంత్రిత్వాలకు లొంగియుండే స్వభావం ప్రజలకలవడినచో ప్రయోజనముండదు. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో పరిపాలనా విధానమును గూర్చి సూచనలు లేవు. ఎన్నికలయానంతరం ప్రజలకు పూర్తి అధికారం మార్చబడునను ఉద్దేశంతో పనిచేయుచున్నారు.

అట్లా జరుగకపోతే భారతీయులు ప్రజలు తిరిగి స్వాతంత్ర్య సమరంలో దిగాలి. కనుక ఎన్నికలు వేరొక

ముఖ్య ప్రయోజనమునకు ప్రాతినిధికగా నుండాలి. తర్వాత సమస్యాకి మన ఆయుధాలు ఎంత? ఇంతవరకు సత్యాగ్రహము అపజయం పొందినాకూడా ఎన్నికల విజయం రూపాన్నే లాభాలను పంచుకొన్నాం. సహాయ నిరాకరణ భావం మరీ మరీ మనలో జీర్ణించుటకు బదులు రాజ్యాంగ నిర్మాణ నిర్వహణ తత్వం ఎక్కువ అలవడుచున్నది.

శాసన సభలు రాజీనామాగా నిష్ఫలమైనప్పుడు, నిర్మాణ కార్యక్రమం ప్రశంసనీయముగు ఆదర్శంగానే మిగిలియున్నప్పుడు, ముఖ్య సత్యాగ్రహ నిరోధశక్తి తగ్గుచున్నప్పుడు, జైలుకు పోవడం నామకః జరిగినప్పుడు, కాంగ్రెసువారిలో విషమస్థితి నెదుర్కొనవలసి వచ్చును. అందుకు మనం తయారగుటకు ప్రయత్నించలేదు.

ఈ ప్రశ్నలన్నీ మమ్ము వేధించుచున్నవి. ఈ సందర్భాను రాజీతత్వాన్ని అణచుటకు నేతల పెద్దలను జైలులో త్రొక్కి బ్రిటిషు ప్రభుత్వంవారు కాంగ్రెసు బలం తగ్గించిరి. భారత జాతీయకాంగ్రెసును అణచివేయుటకు అధికారులు చేసిన యత్నాలను కాంగ్రెసు నిరసింపలేదు. తమ చర్యలయొక్క రాజకీయ విలువను గూర్చి వేరు విధముగు అభిప్రాయం గల కాంగ్రెసువారి చర్యలు సరిపెట్టి నిర్బంధించుటకు నిరంకుశాధికారులకు వేరొక సాకు ఈ తీర్మానంవల్ల దొరికింది.

కాంగ్రెసు యిదివరకు అనేకసార్లు అహింసా తీర్మానాన్ని గాంధీగారి అభిప్రాయానికి భిన్నంగా వ్యాఖ్యానంచేసి యుండెను. 1940 జూలై 27 వ తేదీని కాంగ్రెసు అధ్యక్షుడు, "కాంగ్రెసు రాజకీయ సంస్థ ప్రపంచశాంతి స్థాపించు సంస్థ కాదు. అహింస విషయమున గాంధీమహాత్మునితో సరిగా నడువదు. దేశంలో అరాజకం జరిగినప్పుడు, విదేశపు దాడి రానున్నప్పుడు, హింసా విధానం పూర్తిగా విడువ గలమని మాలో చాలామంది అనుకోము" అని నుడివెను.

స్పూర్తైన అహింసా విధానమునుండి యిదివర కనేక సార్లు ఒకప్పుడు మహాత్ముని సూచన ననుసరించియే (13-7-44 గిల్డరు ప్రకటన) దారి తప్పి నడచినందున ఈ తీర్మానములో ఈ అహింసా సిద్ధాంతాన్ని యింత ఎక్కువగా ఉద్ఘాటించుట మా కర్థం కాలేదు.

కాంగ్రెసిజం కానటువంటి పలుకుబడిగల రాజకీయ వర్గాల బృందము ఏమీ లేదని మేము విశదం చేయదలచు కొన్నాము. లభ్యమైన శక్తులన్నింటిని పునః సంఘటన కావించకపోతే శౌర్య నిరోధవుద్యమం ఏదైనప్పటికీ మూనాన్నాళ్ళ ముచ్చటగా మాత్రం తేలుతుంది. కనుక దేశమిప్పటి ఉత్సాహ సమయంలో అలా పునః సంఘటించవలసిన అవసరాన్ని గ్రహిస్తున్నది. ఎన్నికల మాయ పోరాటాల గల భాలో ఈసంఘటనను ఉపేక్షిస్తున్నారు. భారతమంత్రి బెది

రించినందునగాని, వైపాత్రియున్నీ, కొందరు గవర్నర్లున్నూ శాంతి సంప్రదింపులను నిలిపివేసిన విషయమైనా, ఆ బెదిరింపు ను పునఃశ్చరణ చేసినందునగాని నేటుగా ఈ నత్ప్రవర్తన వైఖరి జనించలేదనే అనుకుంటున్నాము. మాకింక నిరాధార మనే భావిస్తున్నాము.

గత మహాసంఘర్షణలో పాల్గొన్న వారనేకులు యిప్పటికి గొంతెత్తి మాట్లాడగల స్థితిలో లేరు. అన్నిరకాల దృక్పథాలవారున్నూ, మనస్సు విప్పి చెప్పుకొనేందుకు సమానావకాశాలు సంపాదించకుండానే గడిచిన ఈమూడేళ్ల చిక్కు సంఘటనలను గూర్చి ఈవిధంగా ఏకాఏకి తీర్పు చెప్పివేయడం ఏమి ఔచిత్యమో గ్రహించలేకపోతున్నాము.

సుశిక్షితులమైన కాంగ్రెసు యోధులమైన మమ్ములను గూర్చి తీర్పు చెప్పేందుకు మీకుగల హక్కును మావరకు మేము కాదనము. మీ తీర్మానం అర్థాంతరంగా అలాటి తీర్పే అవుతుంది. సంగతుల నెక్కువ నిర్ధారణగా మీరు పునర్విచారణచేసి నిష్పక్షగా నేరాలుమోపి యథావిధిగా విచారణ సంఘాన్ని ఏర్పరచి మమ్ముల్ని మేము సమర్థించుకో గలందులకై సదరు సంఘంముందు హాజరవడానికి మాకు మీరు సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నాము.

మీ దృష్టి నాకర్షించబూనడం మాకు మామూలుగా అయిష్టమే. అయినా, స్వాతంత్ర్య పోరాటపు కర్తవ్యంలో [illegible] మీద కష్టించడం [illegible]

ణంగా చూపబడుతున్నది. గనుకను మాకు దోషం చేశామనిపించడంలేదు. కనుక మేము కోరేది కేవలం మా ఆత్మగౌరవ సమర్థనమే గాదు. కాంగ్రెసులో మా దృక్పథానికి గల గణ్యతనుకూడా సమర్థించాలని కోరుతున్నాము. సామ్రాజ్యలీల అలాయుండబట్టి మీ రనుభవించే స్వేచ్ఛ మాకులేదు. అవద్ధతులనుగూర్చి కృత్యాలనుగూర్చి మీ రిచ్చిన తీర్పుకు ఏలాటి పరిచారం కలిగించారో అదే ప్రచారం మా యీ సంజాయిషీకిన్నీ కలిగించాలని కోరుతున్నాము. మా యీ కోరికను మీరు మన్నించగలరు.

చిత్తగించవలెను,
అరుణ అసఫాలీ,
అచ్యుత పట్వర్థన్.

---

ఆగస్టు విప్లవవీరుడు, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నాయకుడు అయిన అచ్యుతపట్వర్థన్ నాలుగు సంవత్సరాలజ్ఞాతవాసం గడిపినతర్వాత, బొంబాయివచ్చెను. బొంబాయిలో ప్రజలు అఖండమైన స్వాగతమిచ్చారు. కాని బొంబాయి రాష్ట్రకాంగ్రెసు నాయకులు మితవాద దృక్పథంతో, పట్వర్థన్ సన్మానంలో పాల్గొనలేదు. తీవ్రవాదియైన పట్వర్థనుని శితవిమర్శకు గురికావలసి వస్తుందేమోనని తలచి, అతివాదనాయకుడైన అచ్యుత్‌ను సామాన్యవ్యక్తిగా మెంచి

చిన్న చూపు చూచారు. భారత జాతీయకాంగ్రెసువంటి విశాలాంధ్ర ప్రథసంస్థ అతివాద, మితవాద భేదములకు తావీయక అచ్యుత్ సన్మానంలో పాల్గొనవలసియుండేది. కాని ఆదిలోనే యిరువురి మధ్య మరింత తీవ్రాభిప్రాయభేదాలు కల్పించ ప్రయత్నించారు కాంగ్రెసునాయకులు.

తర్వాత పట్వర్ధన్ పూనా చేరగానే అక్కడ ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చి గొప్పబహిరంగసభ, ఏర్పాటు చేశారు. ఆసభలో అచ్యుతపట్వర్ధను ఈవిధంగా ఉపన్యసించాడు.

"భారతదేశ సంపూర్ణస్వాతంత్ర్య సంపాదనకై కాంగ్రెసు పార్లమెంటరీ కార్యక్రమం, మంత్రివర్గాల నిర్మాణాలు కేవలం ఒక్కఆయుధంమాత్రమే. ఈమంత్రివర్గాల ఆయువుపట్టు కాంగ్రెసు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాబాహుళ్యం చేతుల్లోనున్నది. ఈమంత్రివర్గాలు రాష్ట్రగవర్నరులను జీవచ్ఛవాలుగా మార్చి నిరంకుశ పరిపాలనను నాశనం చేయాలి.

ప్రస్తుతం రాష్ట్రాలలో సాగుతున్న పరిపాలన కేవలం కాంగ్రెసురాజ్యమని చెప్పడానికి వీలులేదు. మంత్రివర్గాల చేతులలోని అధికారం ఎంతస్వల్పమైనప్పటికీ ఆఅధికారాన్ని కాంగ్రెసుసంస్థను బలపర్చడానికే వినియోగించి అంతిమ స్వాతంత్ర్యసాధనకై శక్తివంతమైన సాధనాలను సృష్టించాలి. కాంగ్రెసు కార్యక్రమంలోను, పంథాలోను, అనుసరించే విధానాల్లోను పెద్దమార్పులనుగొనిరావాలి. సంపూర్ణ స్వాతం

త్వ్యం లేనప్పుడు రాష్ట్రాలలోని మంత్రివర్గపరిభుత్వాలు ఏదో పెద్దమార్పులు తెస్తాయనిఅనుకోలేము. అయినప్పటికీ బ్రిటిష్ అధికారం నామరూపాలులేకుండా నశింపజేసేందుకు ఒకమార్గమును సృష్టిస్తాయని ఆశిస్తున్నారు.

1942 ఆగస్టు ఉద్యమం ఫలితంగా పైకివచ్చిన విప్లవ శక్తులకు కాంగ్రెసు మహాసంస్థలో సముచిత స్థానముండాలి. చరమలక్ష్యముగు భారతస్వాతంత్ర్యసాధనకై విప్లవశక్తులతో నిండిన కాంగ్రెసు స్వశక్తి ఆధారపడియుండాలిగాని, ఈబ్రిటిషుపరిభుత్వ ప్రతినిధులపైగాని, రాయబారాల ఫలితాలపైగాని ఆధారపడియుండడం తగదు. గమ్యస్థానాన్ని చేరుకోడానికై మనం అనుసరించే కార్యక్రమంలో ఈరాయబారాలు కేవలం ఒకభాగంగా మనం ఎంచుకోవాలి. గాని మన పని యింతటితో తీరిపోయిందనుకోగూడదు. దేశంలోని విప్లవశక్తులన్నింటిని సమీకరించి, స్వాతంత్ర్యసముపార్జనాదీక్షతో ఆత్మబలిదానానికి సంసిద్ధులై సైనికుల్లా పనిచేయడానికి సిద్ధంగాఉన్నవారితో పెద్ద విప్లవసైన్యాన్ని నిర్మించవలసిన అవసరం ఎంతైనావుంది" అని గంభీరోపన్యాసమిచ్చారు.

అచ్యుతపట్వర్థను కాంగ్రెసు సోషలిస్టుల భవిష్యత్కార్యక్రమాన్నిగురించి యిట్లా చెప్పాడు.

"సాంఘికవ్యవస్థ మార్చడానికి అత్యంతశక్తివంతమైన కొత్తపథకం తయారుచేసి భారత కార్మికులలో కమ్యూనిస్టు

లకు గల పలుకుబడి తొలగించడానికి కాంగ్రెసు సోషలిస్టులు వూనుకుంటారని" చెప్పారు.

రావు, అచ్యుతపట్వర్ధనులు భారత స్వాతంత్ర్యరంగంలో వల్లభాయి, విఠలుభాయి సోదరులవలె పనిచేయసాగారు. వల్లాభాయిపటేలు బార్డోలీ స్వాతంత్ర్యవీరుడైతే, అచ్యుతపట్వర్ధన్ సతారా స్వాతంత్ర్యవీరుడు.

ఇట్టి విప్లవవీరుడు అచ్యుతపట్వర్ధన్ యొక్క అజ్ఞాతజీవిత చరిత్రను, భారతదేశస్వాతంత్ర్య చరిత్రలో చరిత్రకారులు వ్రాయుట ఎట్లు మరచిపోగలరు! ఈ అజ్ఞాతవీరుల జీవితగాథలే వాస్తవిక దేశచరిత్ర.

పట్వర్ధన్ విజ్ఞానంలో సముద్రుడు. ఈతని గృహంలోని పుస్తకాలబీరువాలో దేశంలో ప్రచురణ అయ్యే ప్రతి రాజకీయ పుస్తకం వెంటనే వెలుస్తూయుంటుంది. సాధారణంగా ఈతను చదవని రాజకీయ గ్రంథాలు లేవు. రాజకీయ గ్రంథాలే కాదు. అన్ని విషయాలపైన వ్రాయబడిన గ్రంథాలు ఆతనివద్ద ఎప్పుడు వుంటాయి.

ఈతను తన విజ్ఞానాన్ని ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించడానికి, భారతదేశ దాస్యవిముక్తి తోడ్పడడానికే, ప్రజాసేవకు వినియోగించాడు. అచ్యుత పట్వర్ధన్ అజ్ఞాతవాసంలో, ప్రభుత్వం ఒకచోటనుండి మరొకచోటికి యుద్ధసామగ్రిని రవాణాచేయునప్పుడు, అచ్యుత యుద్ధసామగ్రిని తీసుకొనుపోవు రైళ్ళు రాకపోకలను విచిత్రంగా తెలుసుకొని

ఆ రైలుబండ్ల రాకపోకలను ఆటంకపరచడానికి ప్రయత్నాలు చేసేవాడు. ఆరోజులలో అచ్యుతపట్వర్ధన్ పేరు తలచుకొంటే సింహస్వప్నంగా యుండేది రైల్వే అధికారులకు.

## గాంధీజీపై విశ్వాసం.

పట్వర్ధన్ యింత విప్లవవాదియైనా గాంధీగారి పేరెత్తితే వినమ్రుడైపోతాడు. గాంధీజీయందు గాఢమైన విశ్వాసాన్ని వెలిబుచ్చుతాడు. అచ్యుత్ పట్వర్ధన్ కూడా రామమనోహరలోహియావలె గాంధియిస్ సోషలిస్టు. ప్రతి విషయంలోను వీరు తుది నిర్ణయంలో కాంగ్రెసును అనుసరిస్తారు. కాంగ్రెసు విధానాన్ని బలపరుస్తారు. సాధ్యమైనంతవరకు కాంగ్రెసును విప్లవాత్మకం చేయుటానికి ప్రయత్నిస్తారు. కాంగ్రెసు చరిత్రింతా చూస్తే, దేశంలో పోరాటం ఎక్కువయ్యే కొలది కాంగ్రెసు నాయకులు అతివాద ధోరణిని అవలంబించవలసివచ్చింది. అతివాద కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టవలసివచ్చింది. ఇంతవరకు దేశములో జరిగిన పోరాటాల ఫలితమే నేడు కనబడుచున్న అతివాద చైతన్యము.

అసలు దేశంలో ఈ రాజకీయ చైతన్యానికి కారకుడు మహాత్మాగాంధీయే యని అచ్యుతపట్వర్ధనుకు మహాత్ముని యందు ఎంతో భక్తి. మహాత్ముని పవిత్రశక్తిద్వారా కాంగ్రెసు మహాసంస్థ దేశంలో గొప్ప పలుకుబడి శక్తిని సంపాదించింది. ఏ దేశ నాయకుడైనా కొంతకాలంవరకే ప్రజ

త్నించినప్పుడు, క్లిష్టసమయాలలో ఆ దేశంచూపిన ధైర్యసాహసాలే లెక్కకువచ్చి, చరిత్రగా మారుతుంది.

స్వాతంత్ర్య హక్కులన్నిటిలోను వాక్స్వాతంత్ర్యం గొప్పది. 25 ఏండ్లకితం "స్వరాజ్యం నాజన్మహక్కు" అని చెప్పినందులకు తిలకు మహాశయునకు ప్రభుత్వం ఆరేండ్లు శిక్ష విధించింది. ఆ వాక్స్వాతంత్ర్యాన్ని దేశం గాంధీజీ నాయకత్వంద్వారా నేడు సాధించింది. దీనికి తార్కాణం— ప్రభుత్వంతో ప్రత్యక్షంగా, మాదేశాన్ని విడిచిపొండి అని చెప్పి పోరాడగల్గుతున్నాము.

మన దేశంలో స్వాతంత్ర్య వృక్షం నాటి పెంచి పెద్దజేసింది ఎవరని ప్రశ్నిస్తే, కాంగ్రెసే అని సమాధానం చెప్పాలి. ఈ స్వాతంత్ర్యవృక్షాన్ని పెంచడానికి ఎట్టి స్వార్థపు కోరికలనుగాని, పదవులనుగాని దృష్టిలో పెట్టుకోకుండా, కాంగ్రెసులోని స్త్రీలు, పిల్లలు, పెద్దలు తమ రక్తంపోసి పెంచారు. కాంగ్రెసు మహాసంస్థ ఆ స్వాతంత్ర్య వృక్షం కాచే అమృత ఫలాలను అందరికీ సమానంగా యివ్వాలనితలచింది. ఈ స్వాతంత్ర్య వృక్షానికి కావలి పవిత్రమూర్తి, తపస్వియైన గాంధీ మహాత్ముడు. నేడు కాంగ్రెసుద్వారా మహాత్ముడు స్వాతంత్ర్యమంత్రాన్ని పల్లెపల్లెకు తీసుకొనివెళ్ళాడు. కాంగ్రెసే మహాత్ముడు. మహాత్ముడే కాంగ్రెసు. 1921సంవత్సరమునుండి కాంగ్రెసు చరిత్రలో మహోజ్వలమైన స్వాతంత్ర్య ప్రయత్నం వుంది. కాంగ్రెసు సంపాదించే స్వాతంత్ర్యము ఏ

ఒక్క వర్గానికి, షుమారుగా 40 కోట్ల భారతీయులకూ తినతిండి, కట్టుబట్ట, ఉండ యిల్లు సమకూర్చుటకే. గాంధీగారు, కాంగ్రెసుకోరేది పారిశ్రామికాభివృద్ధి—సమస్త ప్రజాకోటి శ్రేయస్సు—ప్రజాసమైక్యత—ధర్మబద్ధమైన సత్యసామ్రాజ్యం.

అచ్యుతపట్వర్ధను అతివాదియైనా, గాంధీగారినిచూచు నప్పుడు ఒకస్వాతంత్ర్యోపాసకునిచూచిన వానిలా ఉద్రేక పూరితుడవుతాడు. గాంధీగారికి విధేయత కలిగియున్నంత మాత్రంచేత కాంగ్రెసు పెద్దల మితవాదధోరణిని సహించ లేదు. నిష్కర్షగా విమర్శించి, తన అభిప్రాయాన్ని కుండబ్రద్దలుకొట్టినట్లు చెప్పివేసాడు.

స్వాతంత్ర్యపోరాటం సొంపొందాలంటే దేశములో నేడు మితవాదుల సహకారముకూడా కావాలి. మితవాదులు గాంధీజీనాయకత్వము క్రిందనే సహకారం చేయుడానికి అంగీకరిస్తారు. అందుచేతే గాంధీనాయకత్వంక్రింద అతివాదులు, మితవాదులు కలిసికట్టుగా ఉంటే బ్రిటిషుప్రభుత్వమును భారతదేశమునుండి వెంటనే పారద్రోలవచ్చునని చాలమంది రాజకీయవేత్తల అభిప్రాయము.

"అతివాదులు వేరు. మితవాదులువేరు. అందరూ మొత్తంమీద సామ్రాజ్యవాద వ్యతిరేకులు— జాతీయ విప్లవకారులు— సాంఘికవిప్లవం వచ్చినప్పుడే అతివాదులు, మితవాదులు అనే భేదము వచ్చును, కాని దేశస్వాతంత్ర్యపో

రాటంనల్పు సమయంలో అతివాదులకు గాంధీజీ నాయకత్వం ఏమీ అడ్డురాదు" అని కాంగ్రెసు సోషలిస్టుల విశ్వాసము.

"అతివాదుల నాయకత్వము కావాలి అని అన్నమాత్రాన అతివాద నాయకత్వమురాదు. అతి వాదకార్యక్రిమాన్ననుసరించి ప్రజాసామాన్యము పనిచేయ మొదలుపెట్టినప్పుడే అదివస్తుంది. అతివాద కార్యక్రమాన్ని గతపోరాటములో తాము సంపాదించినఅనుభవంమూలము గానే ప్రజాసామాన్యము అర్థంచేసుకోగలదు. అప్పుడే ఆచరణలో పెట్టగలదు" అని కాంగ్రెసు సోషలిస్టుల దృక్పథము.

కాంగ్రెసు సోషలిస్టులలోకూడా గాంధీగారి నాయకత్వంగాని, ఆయన, కాంగ్రెస్ అవలంబించే రాజకీయ దృక్పథముగాని బొత్తిగా గిట్టనువారుకూడా నున్నారు. కానిఅచ్యుతపట్వర్ధను మాత్రము తుదినిర్ణయంలో, కాంగ్రెసు, ఆజ్ఞను జవదాట లేదు.

## ప్రజావిప్లవమే మార్క్సిస్టు పంథా.

అగస్టు ఉద్యమంలోకూడా అచ్యుతపట్వర్ధన్ గాంధీగారి "చేయడమో— చావడమో" అన్న సందేశాన్ని విని దానిని అమలు పర్చసాగాడు.

మార్క్సిజం ఏవిషయాన్నైనా పరిశోధించవలసి వచ్చినప్పుడు లోతుకుపోయి చరిత్రను పరిశోధించడానికి ప్రయత్నిస్తుంది. పోరాటంలో వినియోగించిన [illegible] నే షం

తృప్తిపడక వాటికనుకనున్న శక్తులను పరిశీలించి చూస్తుంది. ఆపోరాటంయొక్క సారాంశాన్ని గ్రహించుతుంది.

ఈ పై సిద్ధాంతం ప్రకారం గత ప్రపంచయుద్ధంలో మన దేశంలోని కమ్యూనిస్టులు పూర్తిగా తప్పుడువంధా త్రొక్కారని చెప్పవలసియుంటుంది. ప్రపంచయుద్ధం నిజ స్వరూపం తెలుసుకోలేకపోయారు. రష్యాతో చేతులుకల్పిన బ్రిటిషు సామ్రాజ్యవాద తత్వాన్ని లోతుకుపోయి పరిశీలించలేకపోయారు. రష్యాపైనున్న మమకారంలో ప్రజాయుద్ధమంటూ సామ్రాజ్యవాదుల యుద్ధానికి సహాయంచేసి, తమ దేశంలో తమ జాతీయనాయకుల ఆధ్వర్యంక్రింద వచ్చిన స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకులయ్యారు.

"మార్క్సిస్టులు చరిత్రను ఒక లక్ష్యంతో పరిశోధించుతారు. మానవ సమాజం క్రమంగా అభివృద్ధి చెందడానికి ఏకారణాలు, ఏసూత్రాలు తోడ్పడ్డాయి అని తెలుసుకోడానికి ప్రయత్నిస్తారు. అందుకు వ్యక్తులవైపుగాక ప్రజలవైపు చూస్తారు." ఈ మార్క్సు సిద్ధాంతాన్ని బరన్సు చెప్పాడు.

ఆగస్టు విప్లవాన్ని కాంగ్రెసు పోరాటం కాదనిచెప్పి కొందరు ఋజువుపర్చచూచినా, ఆవిప్లవంమాత్రం ప్రజలమధ్యనుండి వచ్చిన విప్లవచిచ్చన్నమాటమాత్రం యదార్థమన్నమాట మరల నిచ్చట పేర్కొనన సక్కరలేదు. ఈ సత్యాన్ని ఎవరూ కాదనలేరు. ఆ ప్రజావిప్లవ శక్తులను సమీకరణచేసి స్వాతంత్ర్య పోరాటానికి అభిముఖంగా త్రిప్పలేకపోయారు

కొందరు పై మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అవగాహన చేసుకొన్న నాయకులు కొందరు మాత్రం, ఆ ప్రజావిప్లవాన్నే చక్కని వీలుగా తలచి, దానినే స్వాతంత్ర్య పోరాటంగా మార్చారు.

ఆ స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలకు ఒక కార్యక్రమాన్నిచ్చి నడుపగల్గినవారిలో అచ్యుతపట్వర్థన్ ఒకడు. ఆ రోజులలో అచ్యుతపట్వర్థన్ రహస్య రేడియోద్వారా ప్రజల నుద్రేకపరచు ఉపన్యాసవర్షములు గురిపించెడువాడు. ఈ స్వతంత్ర భారత రేడియోనుగురించి పట్వర్థను సహచరురాలైన ఉషా మెహతా ఒక చక్కని గాథ చెప్పింది. ఈమె 1942 సం॥ లో రహస్య రేడియో ప్రచారముచేసినందుకై అరెస్టుచేయబడి, 1946 ఏప్రిలులో విడుదలకాబడెను. ఈమె ఆగస్టు విప్లవంరోజులలో నల్పిన సాహసగాథలు విన్నవారికి ఉద్రేకము, దేశభక్తి, కలుగక మానవు. పరదేశంనుండి వచ్చి మన దేశంలో తిష్ఠవేసిన ఈ ప్రభుత్వానికి ముక్కుపచ్చలారని ఉషా మెహతావంటి కన్యలనుకూడా బంధించడానికి వెనుదీయులేదు.

## స్వతంత్ర భారత రేడియో కేంద్రం
## 1942 ఉదంతంగురించి ఉషామెహతా ప్రకటన.

1942 సం॥ ఆగస్టు తీర్మానములో కాంగ్రెసు ఉద్దేశించిన కార్యక్రమమును సాగించుటకై రహస్యంగా రేడియో

ద్వారా కొన్ని సలహాల నిచ్చుచుండుటకై రేడియో ప్రసంగములు చేయువలెనని నేను, నానహచరులున్నూ కలిసి నిర్ణయించితిమి మాసొంత ద్రవ్యంతోనే యీ రేడియో యంత్రములను ఏర్పాటుచేసి ప్రచారం సాగించాము. 1942 ఆగస్టు 20 తేదీని మొట్టమొదటి రేడియో ప్రచారంచేశాము. అప్పుడు రామమనోహర లోహియాగారు బొంబాయిలో అజ్ఞతవాసంలో ఉన్నారు. మన రేడియో 1942 డిసెంబరులో ప్రచారం చేయడం నిలిపివేసింది: లోహియాగారితో మేము సమావేశమైనాము. రేడియో ప్రచారానికి కావలసిన ప్రసంగములను లోహియాగారు వ్రాసేవారు. కొన్ని ప్రసంగాలను నేను అచ్యుతపట్వర్ధనుగారుకూడా వ్రాశాము. వీటిని రేడియోలో చదువుటకు ముగ్గురు నలుగురు ఉండేవారు ఎల్ఫిన్‌స్టను కాలేజీలో ఒకప్పుడు ప్రొఫేసరుగా నుండిన మిస్. కుందన్తూరుగారుకూడా కలరు కాని, ఆమె అరెస్టుకాలేదు. మా రేడియో ప్రసంగాలు స్పష్టంగా వినిపించకపోవుటవల్ల గ్రామఫోను రికార్డులుగా ప్రసంగములను తయారుచేసి, ఆరికార్డులను ఉపయోగిస్తూ ఉండేవాళ్ళం. అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశంలో (1942 సం॥ ఆగస్టులో) చెప్పబడిన ఉపన్యాసములను రికార్డులుగా తయారుచేసి రేడియోలో ప్రచారంచేశాము. మొదట్లో రోజుకొక్కసారి రేడియోప్రచారం ఉండేది. తరువాతతరువాత రోజుకురెండుసార్లు ప్రచారం చేశాము. మా రేడియో ప్రచారయంత్రము బొంబాయి కి·

లోని ఒక సుప్రసిద్ధ న్యాయవాదియొక్క అల్లునియింట్లో ఉంచ బడెను.

మా యంత్రము పోలీసు వారు ఆచూకీతీసి నన్ను అరెస్టుచేయుటకు ప్రయత్నిస్తున్నారని నాకు తెలిసింది.

ఆనాడు నేను రేడియో ప్రోగ్రాము చేయవలెనని లోహియాగారు అన్నారు. ఆనాడు నా రేడియో ప్రోగ్రాముపూర్తియై చిట్టచివరకు వందేమాతరం గీతాన్ని పాడించుచుండగా పోలీసు వారు వచ్చి నన్ను పట్టుకొన్నారు. తాళాలు వేయ బడిన నాలుగు గదులు దాటితేనే గాని నేను రేడియో ప్రసారం చేసే గదిలోనికి రావడానికి వీలులేదు. కానిపోలీసువారు ఆగదిని తాళాలుపగులగొట్టి లోనికి ప్రవేశించి నన్ను అరెస్టు చేశారు.

ఆ స్వాతంత్ర్య మహోద్యమంలో ఉషా మెహతా వంటి అబలలు, అరుణాసఫాలీవంటి వీరనారీమణులు, జయప్రకాష్, పట్వర్ధన్ వంటి యువకవీరులు, గాంధీ, అజాద్, నెహ్రూవంటి పెద్దలు, అనేకులు, పాల్గొన్నారు. అనేకమంది స్వాతంత్ర్య యోధులు అజ్ఞాతంగా ఆహుతి అయిపోయారు.

వీరు యిన్ని కష్టాలకు లోనగుటకు కారణము వారిలో నున్న స్వాతంత్ర్య పిపాసే. "స్వరాజ్యము మాజన్మహక్కు" అని ప్రపంచానికి చాటడానికే భారతప్రజలు ఈ త్యాగాలు చేస్తూ—

# కాంగ్రెసు మహా సంస్థ.

సామ్రాజ్య పీడనవల్ల భారతప్రజలు ఘోరదారిద్ర్యమనుభవిస్తున్నారు. స్వరాజ్యంవస్తే ఈదురవస్థ యుండదు.

భారత దేశ ప్రజలు స్వరాజ్యాన్ని అనగా తాము ఏర్పరచుకొనే రాజ్యాంగాన్ని అంగీకరిస్తారు. తమ అవసరాలకు, కోర్కెలకు అనుగుణ్యంగా వృద్ధి కలుగజేసే రాజ్యాంగాన్ని అంగీకరిస్తారు. భారతజాతి స్వాతంత్ర్యాన్ని పురస్కరించుకొని చేసే రాజ్యాంగాన్ని భారతీయులు అంగీకరిస్తారు. భారత దేశ ఆర్థిక రాజకీయ వ్యవస్థను విధించే హక్కు ఏపరాయి దొరతనానికీ లేదు. భారతప్రజలది సహించలేరు. అలాటి ప్రయత్నాలను భారతప్రజలు గట్టిగా ఎదిరించి తీరుతారు. జనాభాయావత్తుకు రాజ్యాధికారం చిక్కవలెను. ప్రభుత్వం ప్రజల అదుపాజ్ఞలలో నుండాలి.

అలాటి సిసలైన ప్రజా రాజ్యమే కాంగ్రెసు ఆశయం. ఈ ప్రజారాజ్యం, ప్రజాపరిషత్తుద్వారానే ఏర్పడాలి. యుక్త వయస్సు వచ్చిన దేశస్థులందరు ప్రజాపరిషత్తు నెన్నుకోవాలి. దేశ రాజ్యాంగాన్ని ఖాయపరచుకొనే హక్కు ఈ ప్రజాపరిషత్తుకుండాలి. ప్రజాపరిషత్తే భారత ప్రజా రాజ్య మేర్పరచాలి. ఇందుకోసమే కాంగ్రెసు దేశంలో పనిచేస్తున్నది. ఇందుకోసమే కాంగ్రెసు ప్రజలను కూడగట్టుకొని తయారు చేస్తున్నది. నిరంతరం యిదే కాంగ్రెసు ధ్యాస.

ఇంగ్లాండులోను, ఇండియాలోను అధికారము వహించియున్న బ్రిటిషుప్రభుత్వము, వారి చర్యలవల్ల ప్రజలకుగల నమ్మకము, ఆశ క్రమేణ అడుగంటినవి. భారతప్రజలయందు జాతీయాభిమానము, స్వదేశాభిమానము వికసించుచున్న కొలది బ్రిటిషుప్రభుత్వమువారి ధోరణి మరింతబిరబిగిసినది. వారియందు ప్రజలకేర్పడియుండిన భక్తి తాత్పర్యములు పటాపంచలైనవి.

బ్రిటిషుసర్కారుకీ, భారతప్రజకు యిప్పుడున్న సంబంధం సరిగా వర్ణించవలెనంటే ముక్తసరిగా ఒక్కటేమాట చెప్పాలి. పీడించేవాడికీ, పీడింపబడేవాడికి ఉండే సంబంధం అది. కను కనే యేవిషయంలోను ఉభయులకు కలవదు. ప్రతి విషయంలోను ఎడమొగం పెడమొగమే, భిన్నమార్గాలే— ఈసంబంధం తెగాలి. తెగిపోతుంది. తెగిపోయినరోజునే భారతప్రజలకు స్వేచ్ఛగా ఊపిరాడుతుంది.

బ్రిటిషు సర్కారుతో తెగదెంపులకోసమే భారత సంస్థ కాంగ్రెసు ప్రయత్నం చేస్తోంది. బ్రిటిషు సామ్రాజ్య దుర్గంమీదకు భారతప్రజలను దాడి నడిపింది. జాతీయపతాకం నీడను భారతప్రజలు నిలబడి, గుడ్లురిమే బ్రిటిషుసామ్రాజ్యాన్ని ధిక్కరించారు.

స్వరాజ్య సంపాదనకు ప్రజలు కోరుకున్న సంస్థ కాంగ్రెసు. ప్రజలవల్ల కాంగ్రెసు బలపడింది. కాంగ్రెసువల్ల ప్రజలశక్తి హెచ్చింది, స్వరాజ్యం తెచ్చేది కాంగ్రెసేనని భారతీయుల నమ్మకం.

ఇట్టి కాంగ్రెసు మహాసంస్థ ఇచ్చిన స్వాతంత్ర్య సందేశాన్ని విని భారతయువకులు ఉత్తేజపరులయ్యారు. యువకులేగాదు— భారతదేశంలోని ఆబాలగోపాలం అని చెప్పాలి.

## కాంగ్రెసు సోషలిస్టులు

"తత్వవేత్తలు ప్రపంచాన్ని గురించి అనేకవిధాల వ్యాఖ్యానాలు చేశారు. కాని ప్రపంచాన్ని మార్చడమెలా?" అనేది ముఖ్యమైన సమస్యఅని కారల్ మార్క్సు అన్నాడు. మార్క్సు సిద్ధాంతాలన్నిటికీ యిదే ముఖ్య ఆశయం. అందుచే మార్క్సిజం కేవలం చదివి సంతోషించే విజ్ఞానశాస్త్రమే కాదు. మార్పు చెందుతున్న ప్రపంచంలో తమ కర్తవ్యాన్ని నిర్వహించడానికి మానవులు యీ విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి.

కాంగ్రెసు సోషలిస్టులు విజ్ఞానాన్ని సంపాదించి, ఆ విజ్ఞానంద్వారా, కాలపరిస్థితులనుబట్టి కలిసివచ్చే అవకాశాలను తమ పోరాటాశయానికి అభిముఖంగా త్రిప్పుకొనడానికి ప్రయత్నిస్తారు. ఆపోరాటాన్ని సోషలిస్టు ప్రభుత్వస్థాపనకుపయోగిస్తారు.

సోషలిజమనేది ఎక్కువ ఉత్పత్తిసిద్ధాంతంమీద ఆధారపడి వుంటుంది.

సోషలిజం అనగా ఆర్థికరంగంలో ఈ క్రిందివి నెరవేర్చాలని కారల్ మార్క్సు నిర్దేశం చేశాడు.

(1) ఉత్పత్తిసాధనాలను సమాజపరం చేయాలి. (2) ఉత్పత్తిశక్తులను చాలాఅభివృద్ధిచేయాలి. (3) ప్లానుప్రకారం ఉత్పత్తి కొనసాగించాలి.

మార్క్సు తన ఆర్థికశాస్త్రంలో ఉత్పత్తికిఎక్కువ విలువ నిచ్చాడు. సోషలిస్టు సమాజంలో లాభంకోసంఉత్పత్తి జరుగదు. ప్రజోపయోగంకోసం ఉత్పత్తి చేస్తారు. అందుచే అనుకున్న ప్లాను ప్రకారం ఉత్పత్తి చేయుడానికి సాధ్యపడుతుంది. ఉత్పత్తి పరికరాలను ఎంత అభివృద్ధి చేసినప్పటికీ సోషలిజంలో ప్లాను ప్రకారం ఉత్పత్తి జరుగుచుండుటచేత అధికోత్పత్తి అనేదియుండనే యుండదు.

సోషలిజంయొక్క ముఖ్యసూత్రం ఉత్పత్తి సాధనాలపై వ్యక్తుల యాజమాన్యం తొలగించి సమాజమంతటి యాజమాన్యం స్థాపించడం. దీనిలో ఏమీ ఆధ్యాత్మికసూత్రం యిమిడిలేదు. వ్యక్తుల అధికారంలో ఉత్పత్తి వుండడంవల్ల ఉత్పత్తికుంటుపడుతుంది. మానవుడు కనిపెట్టిన ఉత్పత్తి శక్తులుపూర్తిగా వినియోగపడుటలేదు. అందువల్లనే ఆటంకాలు తొలగించి ఉత్పత్తిని సమాజంయొక్క అధీనంలో వుంచాలి. అప్పుడు ఒకప్లాను ప్రకారము ఉత్పత్తి శక్తులను వృద్ధిని చేయువచ్చు.

ఈనూతన ఉత్పత్తివిధానమే మార్క్సు చెప్పిన సోషలిస్టు ఆర్థికసూత్రం. మార్క్సుసూత్రాన్ని అమలు పర్చాలంటే, దేశం ఎన్నోసంవత్సరాలు ఘుంఘుషు నడపాలి, ప్రజ

లలో గొప్పవిప్లవచైతన్యం రావాలి. అనాడే కారల్ మార్క్సు మహాశయుని ఆశయం నెరవేర్తుంది. ఆయన ఆశయం నెర వేరిననాడే సర్వసమత్వమైన ప్రజారాజ్యం ఏర్పడుతుంది.

ఈమార్క్సు సిద్ధాంతాన్ని దృష్టిలో పెట్టుకొని భార తదేశంలోని కాంగ్రెసు సోషలిస్టులు, ప్రజాసంస్థయైన కాం గ్రెసును చైతన్యవంతం చేయాలని తలుస్తున్నారు. కాంగ్రెసు ద్వారా తమ ఆశయం నెరవేరాలంటే తాము కాంగ్రెసులో సభ్యులుగా యుండాలి. అందుచేత కాంగ్రెసులో సభ్యులుగా వుంటూ, సోషలిస్టు ప్రభుత్వ స్థాపనకొరకు ప్రయత్నిస్తు న్నారు. కనుకనే వీరు కాంగ్రెసు సోషలిస్టు లయ్యారు.

అందువల్ల కాంగ్రెసు సోషలిస్టులు అవలంబించేది మార్క్సియన్ సోషలిజమన్నమాట.

సంఘంలో చైతన్యం, మార్పు రావడానికి అహింసే తమ ఆయుధమని వారు అంగీకరిస్తారు. కాని సోషలిజ మనగానే అదొక పెనుభూతంగా తలచి భయపడి దానివినాశం కొరకు ప్రయత్నించే బూర్జువావర్గం, సోషలిస్టులను హింసా పూర్వ కంగా అణచివేయడానికి వెనుదీయదు. అందుచేత సోషలి స్టులు ఆత్మసంరక్షణార్థం, పైగా తాము ఏకష్టజీవుల శ్రేయ స్సుకొరకు, అహోరాత్రులు పనిచేస్తున్నారో అట్టికార్మిక వర్గాన్ని రక్షించేందుకున్నూ, సోషలిస్టు ప్రభుత్వస్థాపన కొర కున్నూ, వీరుకూడా హింసనుపయోగించడం తప్పడంలేదు.

దేశం స్వరాజ్యంపొందినా, ఆ రాబోయే స్వరాజ్యం ఏ బూర్జువా వర్గం చేతిలోనో యుంటే, అందువల్ల ప్రజలకు

కలిగే అధునిక శాస్త్రీయాభివృద్ధి ఏమీ వుండదు. ప్రజలు విజ్ఞానవంతులై యుండడానికి, రాజకీయ పురోభివృద్ధి కలిగి యుండడానికి కూడా అవకాశాలు యివ్వకుండా ధనికవర్గం అధికారాన్నంతా తన యినుప గుప్పిళ్ళలో బిగపడ్తుంది. ఇది పోవాలంటే విప్లవమెంతయినా వాంఛనీయం. విప్లవమన గానే నేను మన నెత్తి పై కూర్చుని పరిభుత్వం చేస్తున్న తెల్ల వాడు పోయి వాడి స్థానంలో నల్లవాడు కూర్చోవాలని కాదు. పరిభుత్వకీలక స్థానంలో ఎవరు కూర్చున్నా, ప్రజలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలు సంపూర్ణంగా వుండాలి. అప్పుడే స్వరాజ్యం అనే పదం సార్థకమవుతుంది. ఇట్టి స్వరాజ్యాన్ని సాధించాలంటే సోషలిస్టువిప్లవం రావాలి సోషలిస్టువిప్లవం ద్వారా సోషలిజం వస్తేనే సత్యమైన స్వరాజ్యమవుతుందని. పాటక ప్రజానీకంలో ఈ కాంగ్రెసు సోషలిస్టులు ప్రచారం చేయవలసియుంటుంది.

సర్వ సమత్వదృష్టితో కాంగ్రెసు సోషలిస్టులు రైతు, కూలీ, మహిళా, యువజనసంఘాలను కట్టుదిట్టపరుస్తూ, ఐక్యత ద్వారా వారిలో ఈ సోషలిస్టు విప్లవసూత్రాలను ప్రచారం చేయవలసియుంటుంది,

కాంగ్రెసుసోషలిస్టులనగానే కమ్యూనిస్టులవలె కాంగ్రెసు పంథాకు ఎదురీదరు. కాని దేశంలో విప్లవచైతన్యాన్ని కొనసాగించడానికి, కాంగ్రెసుపెద్దల మితవాద దృక్పథాన్ని మాత్రం విమర్శించడానికి వెనుదీయరు. విమర్శించినంత మాత్రంచేత కాంగ్రెసు సోష

లిస్టులు కాంగ్రెసులోనుండి విడిపోరు. వారు కాంగ్రెసులోనే యుంటూ, కాంగ్రెసు కార్యక్రమాన్నే ఆచరణలో పెడ్తూ, కాంగ్రెసును తీవ్రవాద సంస్థగా మార్చ ప్రయత్నిస్తారు.

ఇట్టి కాంగ్రెసుసోషలిస్టుపార్టీకి చెందిన నాయకులలో ఒకడు అచ్యుతపట్వర్ధన్.

బ్రిటిషు అమాత్యప్రణాళికను త్రోసి రాజనవలసినదని కాంగ్రెసుకు సలహాయిస్తూ, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ జయప్రకాశనారాయణ, అచ్యుతపట్వర్ధను, అరుణాసఫాలీ, డాక్టరు రామమనోహరలోహియాగార్లు కలసి, బొంబాయినుండి 1946 జూన్ 8వ తేదీని ఒక పెద్ద ప్రకటన చేశారు.

భారతదేశానికి తక్షణ స్వాతంత్ర్యసిద్ధికి అత్యవసరమైన ప్రాథమికసూత్రాలను వివరించి, నిర్బంధరాష్ట్ర వర్గీకరణంవల్ల అమాత్యప్రణాళికలో ఈ ప్రాథమిక సూత్రాలన్నీ లోపించినవని చెప్పి, కేంద్రప్రభుత్వం అధికారాలను పరిమితంచేయుటంచేత, దొడ్డిదోవన భారతదేశంలో బ్రిటిషు పెట్టుబడిదారులు ప్రవేశించి, తమ పలుకుబడి ధృఢతరం చేసుకోడానికి అవకాశం కలదని ఈ కాంగ్రెసుసోషలిస్టునాయకులు తాము చేసిన ప్రకటనలో విశదీకరించారు. ఈప్రకటనలో కాంగ్రెసుసోషలిస్టుపార్టీ దృక్పథముచక్కగా వివరింపబడింది.

శ్రీనివాసా ప్రెస్, రాజమండ్రి. సెప్టెంబరు, 1946. ప్ర. 1000 లు.

# శ్రీ ప్రకాశం

రచయిత:- మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రిగారు

ఇది చూడటానికి చిన్నపుస్తకంలా కనిపించినా ఇప్పటి మద్రాసు ప్రధాని హయాంలో వుంటుంటే తప్ప ఆంధ్రకేసరి చరిత్రంతా విపులంగా చర్చింపబడిందని చదువరులు తెలుసుకుంటారు. చిన్నతనములో అల్లరిచిల్లరిగా తిరిగిన వ్యక్తి ఇంతయభివృద్ధి నొందుతాడనడానికి, నాటకాల్లో వేషాలువేసి కళాభిమానం కలవాడైనా ఒక్కొక్క వ్యక్తి రాజకీయాలలోగూడా యఖండమేధాశక్తి కలవాడౌతాడనడానికి శ్రీ ప్రకాశం గారిజీవితమే చెప్పుతాగాన్నారు. అంతతో సరిపోయిందా? అర్థణా చేతిలో లేనిమనిషి ఆరువేల మైళ్ళ దూరానికి మించిన యింగ్లండుకు పోయి బారిష్టరై, ఏ అవకతవక గుణాలు పట్టుబడకుండా వచ్చి లక్ష లార్జించి పెద్ద పెద్ద భవనాలు కట్టి చివరదశలో త్యాగిగా మారి ఈనాడు మూడుకోట్ల యాంధ్రుల బంగరు హారతులందుకునే జీవితమిది.

వెల రు 0—8—

శ్రీ సత్యనారాయణ పబ్లిషింగ్ హౌస్, రాజమండ్రి.